# తెలంగాణ ముచ్చట్లు

TELANGANA MUCHATLU

అనునిత్యం ప్రజల పక్షం

TELTEL12273

తెలుగు దిన పత్రిక

ఎడిటర్ : బొల్లెపాక రాజేష్



విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న

తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో

పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

9493669669, 9391230209



వరంగల్ | సంపుటి : 2 | సంచిక : 154 | శుక్రవారం | 5 - 07 - 2024 | పేజిలు : 08 | వెల : 5


## రాజ్యసభకు కెకె రాజీనామా

### ఛైర్మన్ ధన్‌కడ్‌కు రాజీనామా పత్రం సమర్పణ



న్యూఢిల్లీ,జూలై4 **తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్‌లో చేరిన వెంటనే రాజ్యసభ సభ్యత్వానికి కే కేశవరావు గురువారం రాజీనామా సమర్పించారు. ఈ మేరకు ఆయన రాజ్యసభ చైర్మన్ జగ్‌దీప్ ధన్‌ఖడ్‌కు రాజీనామా అందజేశారు. గురువారం ఆయన ఛైర్మన్ దన్‌కడ్‌ను కలిసి రాజీనామా లేఖను అందచేశారు. బిఆర్‌ఎస్ పార్టీ ఆయనను రాజ్యసభకు పంపిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సమక్షంలో బుధవారం కేకే కాంగ్రెస్

2 లో




## తెలంగాణ అభివృద్ధికి సహకరించండి



- ఐటిఐఆర్ ప్రాజెక్టును పునరిద్దరించి కేటాయించాలి - రైల్వే కోచ్ ప్రాజెక్ట్, ప్రతి జిల్లాకు ఓ నవోదయ, కస్తూర్బా స్కూల్స్ - ప్రధాని మోడి, హోంమంత్రి అమిత్ షాలతో భేటీ అయిన సిఎం, డిప్యూటి సిఎం -ఎన్నికల్లయాక రాష్ట్ర అబివృద్ధిపైనే దృష్టి పెట్టామని సిఎం రేవంత్ వెల్లడి

న్యూఢిల్లీ,జూలై4**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని ప్రధాన మంత్రి నరేంద్రమోదీని కోరామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. విభజన సమస్యలను పరిష్కరించడంతో పాటు, తెలంగాణకు ఇవ్వాల్సిన నిధులను త్వరగా ఇచ్చేలా చూడాలని కోరారు. ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాతో భేటీ అనంతరం సీఎం, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఎన్నికలప్పుడు మాత్రమే రాజకీయాలు..ఆ తర్వాత రాజకీయాలకు అతీతంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు కొనసాగించాలనే ఆలోచనతోనే ప్రధాని, కేంద్రమంత్రులను కలిశామని అన్నారు. వివిధ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలపై వినతిపత్రాలు ఇచ్చాం. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పనిచేయాలన్న ఆలోచనతోనే వారిని కలిశాం. కేంద్రం వైపు నుంచి కూడా సానుకూల స్పందన కనిపించింది. విభజన సమస్యల పరిష్కారం కోసం కేంద్ర హోంశాఖ చొరవ తీసుకోవాలని రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ఏర్పాటులో భాగంగా విభజన చట్టాలలోని అంశాల గురించి

2 లో





## సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో దారుణం


### ఫిర్యాదు దారుడిని చితకబాదిన ఎస్ఐ

హైదరాబాద్, **తెలంగాణ ముచ్చట్లు :** సైదాబాద్ పోలీస్ స్టేషన్లో దారుణ ఘటన వెలుగు చూసింది. న్యాయం చేయాలంటూ వెళ్లిన ఫిర్యాదుదారుడినే పోలీసులు చితకబాదారు. సైదాబాద్ సింగరేణి కాలనీలో రాంసింగ్ కుటుంబం చిరువ్యాపారం చేసు కుంటూ నివాసం ఉ

2 లో

## తెలంగాణలో మళ్లీ రైతుల ఆత్మహత్యలు

- ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు




హైదరాబాద్,**తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. తెలంగాణలో రైతుల ఆత్మహత్యలు, ఆత్మహత్యాయత్నాలు నిత్యకృత్యం అయినా కాంగ్రెస్ ప్రభుత్వానికి చీమకుట్టినట్లైనా లేకపోవడం దుర్మార్గం అని మండిపడ్డారు. ఈ మేరకు హరీశ్‌రావు ట్వీట్ చేశారు. ఖమ్మం జిల్లాలో మొన్న ఒక రైతు పురుగుల మందు తాగి ప్రాణాలు కోల్పోయాడు. తన సమస్యకు పరిష్కారం చూపడం లేదనే ఆవేదనతో నిన్నసీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లాలోనే మరో రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. ఈ రెండు ఘటనలు మరువక ముందే నేడు ఖమ్మం జిల్లాలోని కారేపల్లి మండలం ఆలియా తండాలో మరో రైతు పురుగుల మందు తాగి ప్రాణాలు వదిలేందుకు సిద్ధమయ్యారు. రైతుల ఆత్మహత్యలు నివారించేందుకు, వారి సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం

2 లో

## నీట్ పరీక్షను రద్దు చేయెుద్దు

- సుప్రీంలో పిటిషన్ వేసిన 56మంది ర్యాంకర్లు
- 8న విచారణ జరుపనున్న సుప్రీం కోర్టు

న్యూఢిల్లీ, **తెలంగాణ ముచ్చట్లు :** నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, పేపర్ లీకేజీల వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై సుప్రీం కోర్టు త్వరలోనే విచారణ చేపట్టనుంది. ఈ నేపథ్యంలో తాజాగా 56 మంది నీట్ ర్యాంకర్లు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నీట్ పరీక్షను రద్దు చేయకుండా కేంద్రంతో పాటు ఎన్‌టీఏను ఆదేశించాలని కోరారు. నీట్ వ్యవహారంపై ఇప్పటివరకు 26 పిటిషన్లు దాఖలు కాగా.. వీటన్నింటినీ జులై 8న సీజేఐ నేతృత్వంలోని



ధర్మాసనం విచారణ జరపనుంది. పరీక్ష రద్దు చేయడం అనేది నిజాయతీగా, కష్టపడి చదివే విద్యార్థులకు ఎంతో నష్టం చేస్తుంది. విద్యాహక్కు ఉల్లంఘనకూ దారితీస్తుంది. అందుకే నీట్-యూజీని రద్దు చేయకుండా కేంద్రంతోపాటు ఎన్‌టీఏకు ఆదేశాలివ్వాలని గుజరాత్‌కు చెందిన సిద్దార్థ్ కోమల్ సింగ్లాతోపాటు మరో 55 మంది విద్యార్థులు సుప్రీం

2 లో

## తెలంగాణలో రాగల ఐదు రోజులు వర్షాలు

### హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక



హైదరాబాద్,జూలై4**తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణలో రాగల ఐదురోజులు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. గురువారం నుంచి శనివారం వరకు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఆదివారం, సోమవారాల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని పేర్కొంది. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, నాగర్ కర్నూల్, వనపర్తి జిల్లాల్లో అక్కడక్కడ వానలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. అలాగే, పలుచోట్ల ఉరుములు, మెరుపులు, 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని చెప్పింది. సోమవారం

2 లో

## మూసి ప్రక్షాళనపై సిఎం దృష్టి

### మంత్రి కోమటిరెడ్డి వెంటకట్ రెడ్డి





నల్లగొండ,జూలై4**తెలంగాణ ముచ్చట్లు :** బీఆర్‌ఎస్ కు గత ఎన్నికల్లో ఏడు స్థానాల్లో డిపాజిట్ రాలేదని మంత్రి కోమటిరెడ్డి వెంటకట్ రెడ్డి అన్నారు. మళ్లీ ఎలా అధికారంలోకి వస్తారు.. పదిహేనేళ్లు ఎలా ఉంటారని ప్రశ్నించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో మంత్రి పర్యటించారు. ఈ సందర్భంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల తర్వాత పాలనపై దృష్టి పెట్టామన్నారు. హైదరాబాదుకు త్రాగునీరు అందించేందుకు మల్లన్న సాగర్ నుంచి నీరు తీసుకొచ్చే పనులకు త్వరలోనే టెండర్లు పిలుస్తామని వెల్లడించారు. మూసి ప్రక్షాళనపై ముఖ్యమంత్రి దృష్టి సాధించారన్నారు. త్వరలో అది పూర్తి అవుతుందన్నారు. ఆగస్టు 15 లోపు రుణమాఫీ అయిపోతుందని చెప్పారు. 4 వేల 500 కోట్లతో హైదరాబాద్, విజయవాడ ఎక్స్ప్రెస్ హైవే సెప్టెంబర్ లో టెండర్లు పిలుస్తున్నామని.. ఉప్పల్, ఘట్కేసర్ఫ్లైవర్ పాత టెండర్ రద్దుచేసి గడ్కరితో మాట్లాడి కొత్త టెండర్ నెలరోజులు లోపు పిలుస్తాని వెల్లడించారు. యాదగిరిగుట్ట ఆలయానికి భాస్కర్ రావు అనే అధికారిని పెట్టి ఆరు నెలల్లో భక్తుల సౌకర్యాలను మెరుగుపరిచాము.

## హిందువులను కించపరిచిన రాహుల్

### ఉద్రిక్తంగ ఆమారిన బిజెవైఎం శవయాత్ర

హైదరాబాద్, **తెలంగాణ ముచ్చట్లు :** ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా పార్లమెంటులో వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ బీజేవైఎం చేపట్టిన ఆందోళనతో నాంపల్లిలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి రాహుల్ దిష్టిబొమ్మకు శవయాత్ర నిర్వహించారు. ఈ క్రమంలో దిష్టిబొమ్మ దహనానికి యత్నించడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో

2 లో

# సంపాదకీయం

## చట్టమంటే భయం లేదు..శిక్ష పడుతుందన్న భీతి లేదు !

మనదేశంలో చట్టాలంటే భయం లేదు. శిక్షలు పడతాయన్న భీతి కూడా లేదు. తప్పులు చేసినా.. తప్పించు కోవచ్చన్న ధీమా ఉండడమే ఇందుకు కారణం. సామాన్యుల నుంచి రాజకీయ నేతల వరకు అందరిదీ ఇదే భావన. కోర్టుల్లో కేసులు వేయడం..ఏళ్లతరబడి వాయిదాలు వేయడం చూస్తున్నారు. ఏ కేసులో కూడా గట్టిగా శిక్షలు పడ్డ దాఖలాలు లేవు. గడ్డి కుంభకోణంలో శిక్షపడ్డ లాలూ ప్రసాద్ యాదవ్ కూడా దర్జాగా ఇప్పుడు ఇంట్లోనే ఉన్నారు. జగన్ అక్రమాస్తుల కేసులో బెయిల్‌పై ఉంటూ ఐదేళ్లు సిఎంగా అధికారం వెలగబెట్టారు. ఎపిని అప్పుల ఊబిలోకి నెట్టి ఆర్థిక విధ్వంసం సృష్టించినా జంకూబొంకు లేకుండా రాజకీయ ఆలోచనల్లో జగన్ ఉన్నారు. తెలంగాణను అప్పుల ఊబిలోకి నెట్టిన కెసిఆర్, ఆయన పరివారం కూడా ఎదురుదాడి విమర్శలతో కాలం గడిపేస్తోంది. బ్యాంకులకు అప్పులు ఎగవేసి విదేశాలకు ఉడాయించిన విజయ్ మాల్యా, నీరవ్ మోడీ తదితరులంతా హాయిగా జివించేస్తున్నారు. చిన్నాచితక కేసుల్లో ఉన్నవారు మాత్రమే జైలుకు వెళ్లడం, సచ్చీలతతో బయటకు రావడం జరుగుతోంది. ఇకపోతే ఇటీవల బీహార్‌లో వరుసగా వంతెనలు కూలుతున్నాయి. ఇప్పటి వరకు ఏడు వంతెనలు కూలాయని తెలుస్తోంది. ఈ ఘటనల తరవాత కూడా కాంట్రాక్టర్ల లో ఎక్కడా భయం కానరావడం లేదు. కనీసం వారెవరో గుర్తించి అరెస్ట్ చేసినట్లుగా కూడా తెలియడం లేదు. వంతెనలు కూలిన ఘటనల్లో అదృష్టం కొద్దీ ఎవరు కూడా గాయపడడం లేదా చావడం జరగలేదు. ఇకపోతే ఇటీవల ప్రధాని మోదీ ప్రారంభించిన అటల్ వంతెనకు పగుళ్లు రావడం, ఢిల్లీ ఎయిర్ పోర్ట్‌లో టర్మినల్ 1 విరిగిపడటం, అయోధ్యలో నీరు లీక్ కావడం, బిహార్‌లో నిర్మాణంలో ఉన్న వంతెనలు కుప్పకూలడం.. వంటి పరిణామాలు వరుసగా చోటు చేసుకుంటున్నాయి. వీటికి తోడు తాజాగా మరో ఘటన బయటపడింది. దేశంలో రైళ్ల ప్రయాణ వేగాన్ని పెంచాలనే ఉద్దేశంతో తెచ్చిన వందే భారత్ ఎక్స్ ప్రెస్‌లలో నీటి లీకేజీలు అవుతున్నాయి. ఓ రైలు కోచ్‌లోని రూఫ్ నుంచి నీరు కారగా ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. కొందరు వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఢిల్లీ, ఉత్తరప్రదేశ్‌లోని వారణాసి మధ్య నడిస్తున్న వందే భారత్ రైలు నంబర్ 22416లోని ఒక కోచ్ పైకప్పు నుంచి నీరు కారింది. దీంతో సీట్లు తడిచిపోయి, ఫ్లోర్ అంతా నీరు నిండటంతో ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. వందే భారత్ రైళ్ల తయారీలో నాణ్యత పాటించలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇవన్నీ ఒక ఎత్తయితే ఉత్తరప్రదేశ్ హత్రాస్‌లో ఘోర ఘటన జరిగింది. ఓదొంగ బాబా కారణంగా 121 మంది మృత్యువాత పడ్డారు. ఇప్పుడా బాబా ఎక్కడున్నారో కూడా తెలియదు. హత్రాస్ జిల్లాలో నిర్వహించిన ఒక మతపరమైన కార్యక్రమం 121 మందికి పైగా అమాయకుల ప్రాణాలను బలిగొనడం దారుణం. సత్సంగ్ పేరిట జరిగిన ఈ కార్యక్రమం ముగింపు సందర్భంలో 'స్వయం ప్రకటిత దేవుడి' పాదధూళి సేకరించడానికి భక్తులు పోటీ పడటంతో అనూహ్యంగా తొక్కిసలాట చోటుచేసుకుని ఈ దారుణానికి కారణం అయ్యింది. ఇంతమంది చనిపోయినా బాబాను పట్టుకోలేక పోయారు. ఈ ఘటన జరిగిన 24 గంటల తరువాత కూడా సంఘటన స్థలంలోనూ, ఆసుపత్రుల వద్ద హృదయవిదారక దృశ్యాలు కనపడుతున్నాయి. తొక్కిసలాట తరువాత అనేక మంది కనపడకుండా పోయారన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. మృతదేహాల్లో తమ ఆత్మీయుల కోసం వెతుకుతున్న దృశ్యాలు కంటతడి పెట్టిస్తున్నాయి. గాయ పడిన వారిలోనూ కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మరణాల సంఖ్య మరింత పెరగ వచ్చన్న వార్తలు కలవరాన్ని సృష్టిస్తున్నాయి. మరణించిన వారిలో దాదాపు అందరూ పేద, మధ్య తరగతి ప్రజలే కావడం గమనార్హం. నిత్య జీవితంలో ఎదురయ్యే కష్టాలు, కన్నీళ్ల నుండి విముక్తి లభిస్తుందన్న ఆశతో ఇలాంటి సత్సంగ్ కార్యక్రమానికి హాజరైన వీరు ప్రాణాలను కోల్పోవాల్సిరావడం బాధాకరం. ఇదంతా దొంగబాబాల కారణంగా జరుగుతున్నదే. ఇలాంటి బాబాలు మనదేశం నిండా వున్నారు. అమాయకత్వం పెట్టుబడిగా వీరంతా వ్యాపారాం చేస్తున్నా పసిగట్టడం లేదు. ఇంతటి విషాదానికి కారణమైన స్వయం ప్రకటిత దేవుడు సూరజ్ పాల్ అకా నారాయణ్ సాకర్ హరి అలియాస్ భోలే బాబా పేరును ఎఫ్ఐఆర్‌లో నిందితునిగా పేర్కొనలేదు. భోలే బాబాపై కనీస నిఘా పెట్టే ప్రయత్నం కూడా చేయలేదు. దీనిని అవకాశంగా తీసుకున్న ఆ 'స్వయం ప్రకటిత దేవుడు' బుధవారం మధ్యాహ్నం నుండి అదృశ్యమైనట్లు వార్తలు వస్తున్నాయి. కార్యక్రమానికి అనుమతి ఇవ్వడం నుండి, బందోబస్తు ఏర్పాటు వరకు ప్రతిదీ అనుమానాస్పదంగానే కనిపిస్తోంది. గతంలో పోలీస్ శాఖలో కొంతకాలం పనిచేసిన ఈ స్వయం ప్రకటిత దేవునికి లైంగిక వేధింపుల కేసులో జైలుకెళ్లిన చరిత్ర కూడా ఉందని అంటున్నారు. కరోనా సమయంలో 50 మందితో సత్సంగ్ నిర్వహిస్తానని అనుమతి తీసుకుని 50 వేల మందితో ఆ కార్యక్రమాన్ని నిర్వహించి వైరస్ వ్యాప్తికి కారణమైన ఘనత కూడా బాధ్యుడి అంటున్నారు. అయినా, రాష్ట్ర ప్రభుత్వానికి, అధికార యంత్రాంగానికి చీమ కుట్టినట్టు కూడా లేకపోవడం ప్రజలు చేసుకున్న దౌర్భాగ్యం. సామాన్య ప్రజానీకం పట్ల అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ...సత్సంగ్‌ల పేరుతో వంచన చేస్తున్న బాబాలను కట్టడి చేయాలి.

## నిరుద్యోగ సమస్యలపై అసెంబ్లీ వేదికగా పోరు

### బిఆర్ఎస్ నేత బాల్క సుమన్ వెల్లడి

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు : రాష్ట్రంలోని నిరుద్యోగుల సమస్యలపై అసెంబ్లీ వేదికగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తామని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ స్పష్టం చేశారు. నిరుద్యోగులకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసానిచ్చారు. తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు. ఏ పార్టీ, ఏ సంఘం, ఎవరి మద్దతు లేకుండా.. సంఘటితంగా సమస్యల పరిష్కారం కోసం నిరుద్యోగులు చేస్తున్న పోరాటం గొప్ప పోరాటం. మోతీలాల్ అనే నిరుద్యోగి 9 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. యూనివర్సిటీల్లో ఆందోళనలు చేశారు. జిల్లాల్లో ర్యాలీలు నిరసనలు చేపట్టారు. నిరుద్యోగుల తెగువకు, తెగింపునకు, వారి పోరాట పటిమకు హ్యాట్సాఫ్ చెబుతున్నాని బాల్క సుమన్ పేర్కొన్నారు. నిరుద్యోగుల సమస్యలపై అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అసెంబ్లీ వేదికగా ఎండగడుతాం. ఈ ప్రభుత్వాన్ని విడిచిపెట్టే ప్రసక్తే లేదు. నిరుద్యగలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దాకా వెంటబడుతాం అని హెచ్చరిస్తున్నాం. నిరుద్యోగుల ఆందోళనల్లో ముందున్న ఆకునూరి మురళి, కోదండరాం ఎక్కడున్నారని నిరుద్యోగులే సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తున్నారు. మీకు ఉద్యోగాలు వచ్చాయని రేవంత్‌ను ప్రశ్నించడం లేదా..? అని బాల్క సుమన్ నిలదీశారు. దేశంలోని ఏ రాష్ట్రంలో ఇవ్వని విధంగా తెలంగాణలో బీఆర్ఎస్ హయాంలో ఒక లక్షా 88 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. ప్రయివేటు రంగంలో కూడా 24 లక్షల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాం. ప్రభుత్వ, ప్రయివేటు రంగంలో కలిపి మొత్తం 26 లక్షల ఉద్యోగాల కల్పన కేసీర్ నాయకత్వంలో జరిగింది. టీఎస్‌పీఎస్సీలో కొద్ది మంది వల్ల తప్పులు జరిగి ఉండొచ్చు. కోర్టు కేసుల కారణంగా అనుకున్నంత వేగంగా సకాలంలో ఉద్యోగాల భర్తీ జరగకపోవచ్చు. చేసినంత వరకు చిత్తశుద్ధితో ఉద్యోగాల భర్తీ చేశాం. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించాలి. లేకపోతే వారి ఉసురు తగులతది రేవంత్ రెడ్డికి. క్షేత్రస్థాయిలో నిరుద్యోగుల పోరాటాలకు కాంగ్రెస్ ప్రభుత్వం దిగివస్తదని ఆశాభావం వ్యక్తం చేస్తున్నాను. ఈ పోరాట స్ఫూర్తిని కొనసాగించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఎల్లవేళలా బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది అని బాల్క సుమన్ భరోసానిచ్చారు.

## సిఎం రేవంత్ ప్రకటపై చలనచిత్ర పరిశ్రమ స్పందన

### డ్రగ్స్ అరికట్టడంలో ముందుంటామన్న దిల్‌రాజు

హైదరాబాద్, తెలంగాణముచ్చట్లు: సైబర్ నేరాలు, డ్రగ్స్ కట్టడిపైతెలుగుచలన చిత్రపరిశ్రమ అవగాహన కల్పించాలన్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచనపై తెలుగు చలన చిత్ర వాణిజ్య మండలి స్పందించింది. డ్రగ్స్, సైబర్ నేరాలను అరికట్టే విషయంలోతమవంతుబాధ్యతగాచలనచిత్రపరిశ్రమ.. ప్రభుత్వానికి అండగా ఉంటుందని టీఎఫ్‌సీసీ అధ్యక్షుడు దిల్ రాజు, కార్యదర్శులు కె.ఎల్. దామోదర ప్రసాద్, కె.శివప్రసాదరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవల సీఎం రేవంత్ రెడ్డిని కలిసినప్పుడు తెలుగు చలన చిత్ర పరిశ్రమకు సంబంధించినవిషయాలపైసానుకూలంగా స్పందించారు.ఓకార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. సమాజాన్ని పట్టి పీడిస్తున్న డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణపై సినీ రంగ ప్రముఖులు, సినిమా థియేటర్ యాజమాన్యాలు తమ వంతుగా కృషి చేయాలన్నారు. ఇలాంటి విషయాల్లో గతంలోనూ చిత్ర పరిశ్రమ ముందుండి ప్రభుత్వానికి అండగా నిలబడింది. చలన చిత్ర పరిశ్రమకు సంబంధించిన నటులు,దర్శకులు,నిర్మాతలు,పంపిణీదారులు,థియేటర్ల యాజమాన్యాలు.. డ్రగ్స్, సైబర్ నేరాలు అరికట్టే విషయంలో తమ వంతు బాధ్యతగా వ్యవహరిస్తాయి.

## తెలంగాణా అభివృద్ధికి సహకరించండి

హోంమంత్రి, ప్రధాన మంత్రితో చర్చించామని రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మీడియాకు తెలిపారు. రెండవ రోజు ఢిల్లీ పర్యటనలో భాగంగా గురువారం సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రిలు ప్రధాన మంత్రి, కేంద్ర హోం శాఖ మంత్రిని కలిశారు. రావాల్సిన పెడింగ్ బిల్లులను, సంక్షేమ కార్యక్రమాలను గురించి రాత పూర్వకంగా వినతి పత్రం ఇచ్చారు. ఎన్నికల తర్వాత రాష్ట్ర అభివృద్ధిపైనే పూర్తిగా దృష్టి పెట్టామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి రైల్వే కోచ్ ప్రాజెక్ట్, ప్రతి జిల్లాకు ఓ నవోదయ, కస్తూర్బా స్కూల్స్ ఐటీఐఆర్ ప్రాజెక్ట్ కు తిరిగి అనుమతి మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తెలంగాణాలో డ్రగ్స్ నిర్మూలన, సైబర్ సెక్యూరిటీకి సహకరించాలని కేంద్రాన్ని కోరారు. రాష్ట్రానికి రావాల్సిన 29 మంది ఐపీఎస్ ఇద్యోగులను కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన మంత్రి మోదీని కోరినట్లు తెలిపారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం గురించి చర్చించారు. తెలంగాణకు 25లక్షల ఇండ్లు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరినట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడుతూ... 'తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలు, విభజన చట్టంలో పొందుపర్చిన హక్కులు.. ఈ రెండు అంశాలపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కలిశాం. గోదావరి పరిసరాల్లోని బొగ్గు గనులను వేలం లేకుండా ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్‌కు కేటాయించాలని, రాష్ట్రానికి ఐఐఎం ఇవ్వాలని, ఐటీఆర్ ప్రాజెక్టును తిరిగి పునరుద్ధరించాలని ప్రధానిని కోరాం. వేలం లేకుండా సిగ్గరేణి బొగ్గుగనులను సింగరేణి సంస్థకే కేటాయించాలని, డిఫెన్స్ భూములను అభివృద్ధి కార్యక్రమాలకు ఇవ్వాలని కోరినట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్కమార్క తెలిపారు. ఏపీలో విలీనమైన 5 గ్రామాలను తెలంగాణలో కలపాలని, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి కృషి చేయాలని, తెలంగాణకు 25 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని, జిల్లాకో నవోదయ స్కూల్ ఏర్పాటు చేయాలని, విభజన చట్టంలో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని, రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చాలని విజ్ఞప్తి చేశాం. మా వినతులకు ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్ షా సానుకూలంగా స్పందించారని భట్టి విక్రమార్క తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలను ప్రస్తావించారు. రాష్ట్రానికి రావాల్సిన నిధులు, సింగరేణి బొగ్గు గనులు, పెండింగ్ లో ఉన్న విభజన హామీలు, రక్షణ శాఖ భూముల బదిలీతో పాటు మొత్తం 12 అంశాలపై వినతి పత్రాలు అందించారు. రాష్ట్ర అభివృద్ధి, విభజన చట్టం అంశాలపై ప్రధాని మోడీ, అమిత్ షాకి విజ్ఞాపనలు ఇచ్చామని తెలిపారు. అలాగే.. గోదావరి పరివాహక ప్రాంతంలో ఉన్న సింగరేణి కోల్ బ్లాక్స్ వేలం లేకుండా ఇవ్వాలని కోరామన్నారు. తెలంగాణకు ఒక ఐఐఎం ఇవ్వాలని కోరామని.. ఐటీఐఆర్ ప్రాజెక్ట్, తెలంగాణలో సెమి కండక్టర్ ప్లాంట్ ఏర్పాటు, ప్రతి జిల్లాకు నవోదయ విద్యాలయం ఇవ్వాలని కోరామన్నారు. అంతేకాకుండా.. కస్తూర్బా విద్యాలయాలు, రక్షణ శాఖ భూములను కోరామన్నారు. విభజన చట్టం షెడ్యూల్ 9,10 అపరిష్కృతంగా ఉన్న అంశాలను వెంటనే పరిష్కారం చూపాలని కోరామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అభివృద్ధి చేయాలని, రీజనల్ రింగ్ రోడ్ కు ఒకే నంబర్ ఇవ్వాలని ప్రధానిని కోరామని చెప్పారు. రాష్ట్రాన్ని డ్రగ్ ఫ్రీ రాష్ట్రంగా తయారు చేయాలన్నది తమ లక్ష్యమని పేర్కొన్నారు. అంతేకాకుండా.. భద్రాచలం నియోజకవర్గంలోని 5 గ్రామాలు తెలంగాణలో కలపాలని కోరామన్నారు. సాధ్యమైనంత వరకు అన్ని అంశాలను పరిష్కరిస్తామని కేంద్రం హామీ ఇచ్చిందని భట్టి విక్రమార్క చెప్పారు. వరంగల్ కోచ్ ఫ్యాక్టరీ సాధించడం కోసం తమ ప్రయత్నం చేస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. చేరికలపై సిఎం మాట్లాడుతూ గతంలో కెసిఆర్ చేర్చుకున్నప్పుడు ఇలా ఎందుకు మాట్లాడలేదని అన్నారు. ఎమ్మెల్యేల రాకను తాము ఆపలేమని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో వెనక్కి తగ్గేది కూడా లేదన్నారు.

## సింగరేణిని ప్రేవేటీకరిస్తే ఊరుకోం

### ఐఎన్‌టియూసి ఆధ్వర్యంలో ఆందోళన

పెద్దపల్లి,జూలై4 : గోదావరిఖని సింగరేణి జిఎం. కార్యాలయం ఎదుట ఐ ఎన్ టి యు సి ఆధ్వర్యంలో మహా ధర్నా నిర్వహించారు. సింగరేణి ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఐ ఎన్ టి యు సి నాయకులు, కార్మికులు నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.

## హిందువులను కించపరిచిన రాహుల్

ఆందోళనకారులపై లాఠీలు ఝుళిపించారు. రాహుల్ గాంధీని పార్లమెంటు నుంచి సస్పెండ్ చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. బీజేపీ ఆఫీసు వద్ద నుంచి గాంధీభవన్ వైపు పరుగులు తీస్తున్న ఆందోళనకారులపై పోలీసులు లాఠీలు ఝుళిపించారు. పలువురు ఆందోళనకారులను అరెస్ట్ చేసి వారిని గోశామహల్ స్టేడియానికి తరలించారు.

## నీట్ పరీక్షను రద్దు చేయొద్దు

కోర్టులో పిటిషన్ వేశారు. దీంతోపాటు మే 5న నిర్వహించిన పరీక్షలో అవకతవకలకు పాల్పడిన వారిని గుర్తించి, కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర విద్యాశాఖను ఆదేశించాలని విజ్ఞప్తి చేశారు.నీట్-యూజీ 2024 పరీక్షలో అవకతవకలు, లీకేజీ ఆరోపణల నేపథ్యంలో ఆ పరీక్షను రద్దు చేసి మళ్లీ కొత్తగా నిర్వహించాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అభ్యర్థుల్లో 1563 మందికి గ్రేస్ మార్కులు కలపడం, నీట్‌ను రద్దు చేయడం, ఓఎంఆర్ షీట్లు అందకపోవడం, న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు వంటి అంశాలపై సుప్రీం కోర్టులో దాదాపు 26 పిటిషన్లు దాఖలయ్యాయి. వీటన్నింటిని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన ధర్మాసనం జులై 8న విచారించనుంది.

## సైదాబాద్ పోలీస్ స్టేషన్‌లో దారుణం

ంటోంది. రెండు నెలల క్రితం రాంసింగ్ భార్యకు పక్కింటి వాళ్లతో గొడవ జరిగింది. అదే రోజు రాత్రి ఆమె మృతి చెందింది. దీంతో తన భార్య మృతికి ఇక్కింటే వాళ్లే కారణమంటూ అతను పోలీసులను ఆశ్రయించాడు. ఈ కేసులో సాధారణ మృతిగా పోస్టుమార్టం నివేదిక వచ్చింది. రిపోర్టుపై రాంసింగ్ బుధవారం రాత్రి సైదాబాద్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లాడు. అతడిని చూసిన ఎస్సై సాయికృష్ణ ఓ గదిలోకి తీసుకువెళ్లి లైట్లు ఆపి సిబ్బందితో కలిసి చితకబాదాడు. తీవ్రంగా కొట్టి దుర్భాషలాడారు. విషయం తెలుసుకున్న బాధితుడి కుటుంబసభ్యులు పెద్దఎత్తున పీఎస్‌కు రావడంతో పోలీసులు సర్దిచెప్పి పంపించారు. తీవ్రగాయాలతో ఉన్న రాంసింగ్‌ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతున్న రాంసింగ్ తనపై దాడి చేసిన ఎస్సై, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను వేడుకుంటున్నాడు.

## తెలంగాణలో మళ్లీ రైతుల ఆత్మహత్యలు

ప్రయత్నించకపోవడం బాధాకరం. ప్రభుత్వానికి పార్టీ ఫిరాయింపులపై ఉన్న శ్రద్ధ, ప్టటెడన్నం పెట్టే రైతుల సంక్షేమం పట్ల లేదు. పురుగుల మందే రైతన్నలకు పెరుగన్నం అయ్యే దుర్భర పరిస్థితులను ఏడు నెలల కాంగ్రెస్ పాలన మళ్లీ తీసుకువచ్చింది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలని, రైతుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని బీఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## తెలంగాణలో రాగల ఐదు రోజులు వర్షాలు

మంచిర్యాల, కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, ములుగు, భూపాలపల్లి, మహబూబాబాద్, వరంగల్, జనగాం జిల్లాలో భారీ వానలు కురుస్తాయని తెలిపింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, భువనగిరి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షాలుపడుతాయని చెప్పింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## రాజ్యసభకు కెకె రాజీనామా

పార్టీలో చేరారు. ఆయన పార్టీ మారడంతో రాజీనామా చేశారు. కేశవరావును బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాజ్యసభకు నామినేట్ చేశారు. 2020 సెప్టెంబర్‌లో కేకే రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణం చేశారు. మరో రెండేళ్ల పదవీకాలం ఉండగానే రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేశారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో ఆయన గత ఏప్రిల్‌లో పార్టీ మారిన విషయం తెలిసిందే. జాతీయ అధ్యక్షుడి సమక్షంలో పార్టీ చేరి.. తాజాగా రాజ్యసభకు రాజీనామా చేశారు.



# దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం

**- సమాజంలో బలహీనవర్గాల కోసం పోరాట చేయడమే ఆయనకి నిజమైన నివాళి**

**- ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు**

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో నేలకొరిగిన తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ పేర్కొన్నారు. దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా అమరుల త్యాగాలను మాజీ ఎంపీ నామ స్మరించుకున్నారు. కొమరయ్య పోరాటతత్వం, ఎందరో త్యాగాల స్ఫూర్తితోనే మనమంతా తెలంగాణను సాధించుకున్నామని చెప్పారు. తెలంగాణ అమరుల మహోన్నత త్యాగాలను సమున్నతంగా గౌరవించుకునేందుకు, భవిష్యత్తు తరాలు, అమరుల త్యాగాల చరిత్రను నిత్యం స్మరించుకునేలా హైదరాబాద్ నడి గడ్డపై దశాబ్ధి ఉత్సవాల చారిత్రక సందర్భంగా " తెలంగాణ అమర జ్యోతి"ని నాడు కేసీఆర్ ప్రజ్వలనం చేశారని... అందులో తాను పాల్గొని స్ఫూర్తి పొందినట్టు నామ నెమరు వేసుకున్నారు. అంతే కాకుండా ఆ మహనీయుడు జీవిత చరిత్రను విద్యార్థులకు తెలుసుకొని వారి ఆశలు, ఆశయాలకు కృషి చేసేలా నాటి ప్రభుత్వం పాఠ్యాంశం పెట్టిందని ఈ సందర్భంగా నామ పేర్కొన్నారు. సమాజంలో ఉన్న బలహీనవర్గాల తరపున పోరాడటవే ఆయనకి ఇచ్చే నిజమైన నివాళి అని నామ అభిప్రాయపడ్డారు.







# ఖమ్మంలో ఘనంగా వస్తు సేవల పన్ను దినోత్సవం

**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** వస్తు సేవల పన్ను దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం ఉదయం సెంట్రల్ జీఎస్టి డివిజనల్ అసిస్టెంట్ కమిషనర్ పి. మరియదాస్ అద్యక్షతన నిర్వహించిన అవగాహన సదస్సులో ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న పన్ను నిపుణులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు. ఈ సదస్సులో 53వ జీఎస్టి కౌన్సిల్‌లో తీసుకున్న నిర్ణయాలు సూపరింటెండెంట్లు జాన్ నూతన్ కుమార్, విజయపాల్, ఎం.వి.శేషగిరిరావు, ఎం.సతీష్ చంద్ర గారు కూలంకషంగా వివరించారు, టాక్స్ డిమాండ్ పై వడ్డీ, అపరాధ రుసుం విషయంలో వ్యాపారులకు వెసులుబాటు కల్పించారని తెలిపారు ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా జి.ఎస్.టి ప్రొఫెషనల్స్ అసోసియేషన్ బాధ్యులు దుర్గాప్రసాద్, రామకృష్ణ, సైదులు, పవన్ కుమార్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ,మోడీ కి వ్యతిరేకంగా జరిగిన విద్యాసంస్థల భారత్ బంద్ గ్రాండ్ సక్సస్

**-ఖమ్మం జిల్లాలో స్వచ్ఛందంగా బంద్ లో పాల్గొన్న విద్యార్థులు,సహకరించిన వారందరికీ ధన్యవాదాలు.**

**-డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ హెచ్చరిక.**

**-డి.వై.యఫ్.ఐ, యస్.యఫ్.ఐ ఆధ్వర్యంలో రఘునాదపాలెం మండలంలో బంద్**






**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** నీట్ పరీక్ష పేపర్ లీకేజిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, విద్యా సంస్థల భారత్ బంద్ గ్రాండ్ సక్సస్ అయిందని,ఖమ్మంజిల్లాలో స్వచ్ఛం దంగా బంద్ లో పాల్గొన్నారని బంద్ తో అయిన మోడీ,బీజేపీ స్పందించకుంటే ఉద్యమాలను ఉ ధృతం చేస్తామని డి.వై.యఫ్.ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల.రమేష్ హెచ్చరించారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని,మోడీ బీజేపీ అవలంబిస్తున్న విద్యార్థి యువజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగిన బంద్ లో భాగంగా స్థానిక రఘునాదపాలెం మండలంలో డి.వై.యఫ్.ఐ, యస్.యఫ్.ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ ను డి.వై.యఫ్.ఐ, యస్.యఫ్.ఐ కార్యకర్తలు బంద్ నిర్వహించారు. అనంతరం చిమ్మపుడి ఉన్నత పాఠశాల ముందు విద్యార్దులు ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ గత నెల రోజులుగా నీట్ పరీక్ష పేపర్ లికేజీపై పార్లమెంట్ లో తుతూ మంత్రంగా స్పందించడనీ, నీట్ పేపర్ లీకేజిపై మోడీకి బీజేపీ కి దమ్ముంటే మీ జేబు సంస్థ అయినా సీబీఐ తో కాకుండా సుప్రింకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఆయన సవాల్ విసిరాడు. దేశ వ్యాప్తంగా విద్యాసంస్థల భారత్ బంద్ విజయవంతం అయిందని, బంద్ తో అయిన మోడీ,బీజేపీ స్పందించి జులై 6న జరిగే నీట్ కౌన్సిలింగ్ ను వాయిదా వేయాలని, సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించి విద్యార్దులకు న్యాయం చేయాలని, నీట్ రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పజెప్పి,నిరుద్యోగ యువతకు విద్యార్దులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేకుంటే ఉద్యమాలను ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరంచారు.ఈ కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ, యస్.యఫ్.ఐ నాయకులు షేక్ నఫీర్,నాగుల్ మీరా, నజీర్,మహేష్,గణేష్, ముజ్జిబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనాదలు కాదు.. అండగా ఉన్నాం

**- తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు లక్ష రూపాయల సాయం - మానవత్వం చాటుకున్న "జాంబవవారసులం" గ్రూపు సభ్యులు - ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు ద్వారా చిన్నారులకు అందజేత**



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం జిల్లా, బోనకల్ మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన నల్లమల కృష్ణంరాజు, స్వర్ణకుమారి దంపతులతో పాటు వారి కుటుంబ సభ్యులు అందరూ ఇటీవల కోదాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించటంతో వారి ఇద్దరు కుమారులు కౌశిక్ (7), కార్తీక్ (4)లు అనాధలుగా మిగిలిపోయారు, దీంతో జాంబవవారసులం గ్రూపు సభ్యులు అందరూ సహకరించి సేకరించిన 1,00,000/- లక్ష రూపాయలను గురువారం ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇసంపల్లి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా చిన్నారులకు అందజేయడం జరిగింది. కని పెంచిన కన్న తల్లిదండ్రులకే అన్నం పెట్టలేక వదిలేస్తున్న ఈరోజుల్లో రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులకు మంచి మనసుతో లక్ష రూపాయలు ఆర్థికసాయం చేసి మానవత్వం చాటుకున్న "జాంబవవారసులం" గ్రూపు సభ్యులకు గోవిందాపురం గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల అమ్మమ్మ, తాతయ్యలతో పాటు 'జాంబవవారసులం' గ్రూపు సభ్యులు పేరెల్లి శ్రీను, మరికంటి కన్నారావు, పెనుగూరి కోటేశ్వరరావు, ఆరెంపుల అంబేద్కర్, సరిగంజి నాగేశ్వరరావు, నారపోగు సుదర్శన్, దేవరకొండ అంబేద్కర్, యడెల్లి వెంకట్, నరేష్, కిషోర్, రాములు, కర్ణాకర్, సైదులు, రవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# దేశ విద్యారంగాన్ని అబాసుపాలు చేస్తున్న మోదీ

**- ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్,పిడిఎస్యు ,ఎన్ఎస్యుఐ విద్యార్థి సంఘాల నేతల మండిపాటు.**

**- నీట్ స్కామ్ పై సమగ్ర విచారణ జరిపించాలి.**

**- నెట్ రద్దు చేయడం ద్వారా నష్టపోయిన అభ్యర్థులకు నష్టపరిహారం చెల్లించాలి.**


**- దేశంలో పాఠశాలల మూసివేతను ఆపాలి.**

**-ప్రైవేట్, కార్పోరేట్ ఫీజులను నియంత్రణ చేయాలి**

**వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు:** దేశవ్యాప్తంగా విద్యాసంస్థల బందులో భాగంగా వనపర్తి జిల్లాలో ఎస్ఎఫ్ఐ,ఏఐఎస్ఎఫ్, పి డి ఎస్ యు, ఎన్ ఎస్ యు ఐ,గిరిజన విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. అనంతరం విద్యార్థుల ర్యాలీ నిర్వహించి రాజీవ్ చౌరస్తాలో విద్యార్థులతో బైఠాయించి విద్యార్థి సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశంలో విద్యారంగాన్ని ప్రధాని మోడీ అపాసకాలు చేస్తున్నారని మండిపడ్డారు. నీట్ స్కాం సమగ్ర విచారణ జరిపించాలని కోరారు. దేశంలో పాఠశాలాల మూసివేతను ఆపాలని, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజులను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.ఆది ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు భరత్,సాయి ,మహేష్ ,వెంకటేష్,రమేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరేష్ ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు వంశీ పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు వెంకటేష్,ఎన్ ఎస్ యు ఐ మండల అధ్యక్షులు చరణ్,గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్ విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.డిమాండ్ చేశారు.లేకుంటే ఉద్యమాలను ఉదృతం చేస్తామని ఆయన హెచ్చరంచారు.ఈ కార్యక్రమంలో డి.వై.యఫ్.ఐ, యస్.యఫ్.ఐ నాయకులు షేక్ నఫీర్,నాగుల్ మీరా, నజీర్,మహేష్,గణేష్, ముజ్జిబు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ నాయక్ దంపతులకు వివాహ వార్సికోత్సవ శుభాకాంక్షలు

**-డాక్టర్ పీటర్ నాయక్ లకావత్**



**ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్ తెలంగాణ ముచ్చట్లు :** నిత్యం ప్రజా సేవలో ఉంటూ ప్రజల కష్టాలను తీరుస్తూ ఉత్తమ ఎంపీపీగా పేరు ప్రఖ్యాతలు పొందిన మా ప్రియ మిత్రుడు కూసుమంచి మండల ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్ దంపతులకు వివాహ వార్సికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతున్నానని నేషనల్ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ సీనియర్ నేషనల్ ప్రెసిడెంట్, సామాజికవేత, వరల్డ్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ డాక్టరేట్ అవార్డు గ్రహీత డాక్టర్ పీటర్ నాయక్ లకావత్ అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ పీటర్ నాయక్ మాట్లాడారు.. నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై ప్రజా సమస్యల పరిష్కారంలో ముందంజలో నిలిచిన మా మిత్రులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని వెదుకుంటున్నట్లు పేర్కొన్నారు..ఈమేరకు బానోతు శ్రీనివాస్ నాయక్ దంపతులను ఆయన ఆశీర్వదించారు.



# ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి.

మక్తల్, తెలంగాణ ముచ్చట్లు: జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ గారి ఆదేశాల మేరకు మక్తల్ మండల పరిధిలోని మంతన్ గోడ్ గ్రామంలో ఎస్సై భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో ప్రజలకు పోలీస్ కళాబృందం వారు సైబర్ నేరాలు, మత్తు పదార్థాల వల్ల జరిగే అనర్థాల గురించి, అంటరానితనం, మూఢనమ్మకాలు, బాల్య వివాహాలు, షీ టీమ్స్, ట్రాఫిక్ చట్టాలు, సీసీ కెమెరాల పై మాటల ద్వారా పాటల రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, ప్రజలు మత్తు పదార్థాలైన డ్రగ్స్ గంజాయి, గుట్కా, మద్యపానం మొదలవాటుకి దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు సేవించడం వల్ల అనారోగ్య కారణాల పాలవుతారని మరియు ఆర్థికంగా కుటుంబాలు దెబ్బతింటాయని, మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలు నాశనం అవుతాయని కావున ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని తెలిపారు. అనంతరం సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని,సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురి కాకుండా తస్మాత్ జాగ్రత్త పడాలని తెలిపారు. సైబర్ నేరాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కి లేదా డయల్ 100 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని తెలిపారు. దొంగతనాల నిర్మూలన గురించి గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల దొంగతనాలు చేయడానికి భయపడతారని అలాగే గ్రామాలలో అసంఘటిత కార్యక్రమాలు నివారించడానికి అవకాశం ఉంటుందని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, గ్రామ పెద్దలు, పోలీసు సిబంది, కళాబృందం సభ్యులు సురేందర్ గౌడ్, శేఖర్, లింగన్న, కళ్యాణి, రుక్య నాయక్ పాల్గొన్నారు.

# వీక్లీ ఐరన్ మరియు ఫోలిక్ ఆసిడ్ సప్లిమెంటేషన్ పంపిణీ



మక్తల్, తెలంగాణ ముచ్చట్లు: ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కౌమార దశలో ఉన్న బాలికలు మరియు అబ్బాయిల లో రక్తహీనత యొక్క అధిక ప్రాబల్యం మరియు సంభవం యొక్క సవాలును ఎదుర్కోవటానికి కను వీక్లీ ఐరన్ మరియు ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్ నిర్వహించడం జరిగిందని ఏఎన్ఎం చంద్రకళ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,మక్తల్ మండలం పరిధిలోని చిట్యాల ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం పంపిణి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆదేశానుసారం ప్రతి గురువారం చిట్యాల గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు.కౌమార దశలో ఉన్న బాలికలు మరియు అబ్బాయిల లో ఉన్న రక్తహీనత సమూలంగా తగ్గించే దిశగా ఈ కార్యక్రమాని దేశవ్యాప్తంగా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో చదువుకుంటున్న ఆరవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు అమలు చేస్తున్నారనీ అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు విదూర్ కుమార్ మాట్లాడుతూ,ప్రతి గురువారం మన పాఠశాలలో చదువుతున్న 6 నుంచి 8వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఈ టాబ్లెట్లు పంపిణీ కార్యక్రమం ఉంటుందని. తెలిపారు.10 - 19 సంవత్సరాల పిల్లలో రక్తహీనత యొక్క ప్రాబల్యం మరియు తీవ్రతను తగ్గించడానికి వీక్లీ ఐరన్ ఫోలిక్ యాసిడ్ సప్లిమెంటేషన్ యొక్క ముఖ్య ఉద్దేశమని, దీనివల్ల ఎలాంటి దుష్ప్రభావాలు కలగవని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం 'రవీందర్ రెడ్డి, అనిల్ కుమార్ రెడ్డి, శ్రీమతి వరలక్ష్మి, శ్రీమతి జ్యోతి' లు మరియు ఆశా వర్కర్ రాధిక లతో పాటు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో రియల్ రంగం పరుగు

## - గత ఆరు నెలల్లో గణనీయమైన పురోగతి
## - సిఎం రేవంత్ రెడ్డి ట్వీట్

హైదరాబాద్,తెలంగాణ ముచ్చట్లు: హైదరాబాద్ లో గత ఆరు నెలల్లో రియల్ ఎస్టేట్ రంగం అసాధారణ వృద్ధి సాధించిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సిటీలో అంతర్జాతీయ, దేశీయ కంపెనీల ఆఫీస్ స్పేస్ లీజింగ్ లోనూ 40శాతం వృద్ధి నమోదైందని ట్వీట్ చేశారు. ప్రభుత్వం నిశ్శబ్దంగా సమర్థవంతంగా పనిచేస్తే..ఇలాంటి మంచి ఫలితాలు వస్తాయన్నారు. తాము కొన్నేళ్లలో హైదరాబాద్‌ను పునర్నిర్మాణం చేసి..ప్రతిఒక్కరికీ అవకాశాలు సృష్టిస్తామన్నారు.ఇదిలా ఉంటే.. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో సుమారు 50 లక్షల చదరపు అడుగుల ఆఫీస్ స్పేస్‌ను డెవలపర్లు లీజుకు ఇచ్చారని కుష్?మన్? అండ్ వేక్‌ఫీల్డ్ రిపోర్ట్ తెలిపింది. దీని ప్రకారం... కిందటేడాది మొదటి ఆరు నెలల్లో గ్రాస్ లీజింగ్ వాల్యూమ్ (జీఎల్‌వీ) 36 లక్షల చదరపు అడుగులు ఉంది. ఇది 40 శాతం గ్రోత్‌కు సమానం. మిడ్ సైజ్ ఆఫీస్‌లకు గిరాకీ బాగుంది. ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో లీజుకిచ్చిన ఆఫీసుల్లో మిడ్ సైజ్ ఆఫీసుల వాటా 48 శాతంగా ఉంది. కిందటేడాది మొదటి ఆరు నెలల్లో ఈ నెంబర్ 26 శాతంగా రికార్డయ్యింది. ఆఫీస్ స్పేస్‌ను ఎక్కువగా లీజుకు తీసుకున్న కంపెనీల్లో ఐటీ-, బీపీఎం కంపెనీలు ముందున్నాయి. ఆ తర్వాత ఫైనాన్షియల్ కంపెనీల వాటా ఎక్కువగా ఉంది. కంపెనీలు ఈ ఏడాది మొదటి ఆరు నెలల్లో లీజుకు తీసుకున్న ఆఫీసుల్లో 80 శాతం మాదాపూర్ ఏరియాలో ఉన్నాయి. హైటెక్ సిటీలో తక్కువ ఆఫీసులు అందుబాటులో ఉండడంతో రానున్న రెండుమూడేళ్లలో గచ్చిబౌలి ఏరియాలో డిమాండ్ భారీగా పెరుగుతుంది. ఈ ఏడాది ఏప్రిల్?జూన్ మధ్య సిటీలో 27 లక్షల చదరపు అడుగుల కొత్త ఆఫీస్ స్పేస్ అందుబాటులోకి వచ్చింది.

# విలీన గ్రామాలను భద్రాచలంలో కలపండి

## తమంతరి తుమ్మలను కలిసిన స్థానిక నేతలు



భద్రాద్రి కొత్తగూడెం, తెలంగాణ ముచ్చట్లు : ఆంధ్రప్రదేశ్ విభజన సందర్భంగా ఏపీలో విలీనమైన గ్రామాలను తిరిగి భద్రాచలంలో కలపాలని స్థానిక నేతలు, ప్రజలు వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును కోరారు. ఈ మేరకు భద్రాచలం విలీన గ్రామాల నేతలు హైదరాబాద్‌లోని మంత్రి నివాసంలో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఎటపాక, గుండాల, పురుషోత్తమపట్నం, కన్నాయిగూడెం, పిచుకులపాడు గ్రామ పంచాయతీలను తిరిగి భద్రాచలంలోనే విలీనం చేయాలని వారు మంత్రి తుమ్మలకు విజ్ఞప్తి చేశారు. ఈనెల 6వ తేదీన తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి భేటీ నేపథ్యంలో విలీన ప్రతిపాదనను వారి ముందు పెట్టాలని కోరారు. ఈ విషయంపై ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశానని, మరోసారి సీఎం దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్తానని మంత్రి తుమ్మల హామీ ఇచ్చారు. అనంతరం స్థానిక సమస్యలపై మంత్రికి విలీన గ్రామాల ప్రజలు వివరించారు. భద్రాచలం- చర్ల ప్రధాన రహదారిలో ఆంధప్రదేశ్ పరిధిలోని ఎటపాక ఆర్ అండ్ బీ రోడ్డు దుస్థితిని ఆయనకు వివరించారు. రోడ్డు పరిస్థితి దారుణంగా ఉందని, ప్రయాణించేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. వెంటనే స్పందించిన మంత్రి ఏపీ ఆర్ అండ్ బీ సీఈతో ఫోన్‌లో మాట్లాడారు. మరమ్మతులు చేసి ప్రజల ఇబ్బందులు తొలగించాలని అధికారిని కోరారు. విలీన గ్రామాల రైతులకు రుణమాఫీ విషయంలో ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా చూడాలని మంత్రిని నేతలు కోరగా.. ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వారికి సూచించారు.

# విభజన సమస్యలు పరిష్కారం కావాల్సిందే

## - ఇద్దరు సిఎంల మధ్య చర్చలు స్వాగతిస్తున్నా
## - మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : విభజన సమస్యలు పరిష్కరించాలని తానూ కోరుకుంటున్నట్లు బిఆర్ఎస్ నేత, మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ చెప్పుకొచ్చారు. ఈనెల 6న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రుల సమావేశం ప్రగతి భవన్‌లో ఏర్పాటు చేయడం సంతోషకరమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఎన్డీయే కూటమిలో చంద్రబాబు కీలకమైన వ్యక్తిగా మారారు. రెండు రాష్ట్రాలకు ప్రయోజనం చేకూరే విధంగా కేంద్ర ప్రభుత్వంపై ఇద్దరు సీఎంలు ఒత్తిడి తేవాలని మాజీ మంత్రి కోరారు. చంద్రబాబు, రేవంత్ రెడ్డి సహచరులు కాబట్టి ఈ సమావేశంలో విభజన అంశాలు కొలిక్కి వస్తాయని అందరూ అనుకుంటున్నారు. సందర్భంగా మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..' ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయి 10సంవత్సరాలైంది. అయినా ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయి. రాష్ట్రం విడిపోయిన సమయంలో తెలంగాణకు చెందిన ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపారు. ఏడు మండలాలను కలపకపోతే సీఎంగా బాధ్యతలు తీసుకోనని ప్రధాని మోడీకి అప్పట్లో చంద్రబాబు చెప్పారు. ఇప్పుడయినా మా మండలాలను మాకు ఇవ్వాలి. కృష్ణా, గోదావరి నదులపై కూడా ఇద్దరు ముఖ్యమంత్రులు చర్చించి నిర్ణయం తీసుకోవాలి. ఇరురాష్ట్రాలకు చెందిన ఆస్తుల పంపిణీ అంశం పరిష్కరించాలని కోరుతున్నా. హైదరాబాద్ చుట్టుపక్కల చాలా విలువైన ప్రభుత్వ ఆస్తులు ఉన్నాయి. వాటిని తెలంగాణ ప్రజలు కాపాడుకోవాలి. వేము విజయవాడలో గుంట జాగా అడుగుతున్నావమా, తిరుపతిలో వాటా ఇవ్వమంటున్నామా?. తెలంగాణ, ఏపీ ప్రజల మధ్య మళ్లీ విభేదాలు లేకుండా ఈనెల 6న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సమావేశం నిర్వహించాలి' అని అన్నారు.



# జడ్పీటీసి ఎంపీపీ ఎంపీటీసీలను సన్మానించిన మాజీ మంత్రి

## - కార్యకర్తలకు, నాయకులకు అండగా ఉంటా
## - మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి జిల్లా ప్రతినిధి తెలంగాణ ముచ్చట్లు: జడ్పీటిసి ,ఎంపీపీ ,ఎంపీటీసీల పదవీకాలం పూర్తయిన సందర్భంగా గురువారం వనపర్తిలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో వీడ్కోలు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. పదవి కాలం పూర్తి చేసుకున్న ప్రజాప్రతినిధులను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్న లేకున్నా అభివృద్ధి లక్ష్యంగా పనిచేశారని, ప్రజలకు ఉపయోగకరమైన సేవలు అందించారాని ప్రజా ప్రతినిధులను అభినందించారు. గతంలో జరిగిన అభివృద్ధికి ఇప్పుడు జరుగుతున్న అభివృద్ధికి చాలా తేడా ఉందని అన్నారు. కార్యకర్తలకు నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం ముల్కనూరులో డిగ్రీ మరియు ఐటిఐ కళాశాల ఏర్పాటు చేయాలి

## - ధర్మ సమాజ్ పార్టీ నాయకుల డిమాండ్

భీమదేవరపల్లి తెలంగాణ ముచ్చట్లు : హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మ సమాజ్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశానికి హాజరైన జిల్లా అధ్యక్షులు మంద రమేష్ మాట్లాడుతూ ముల్కనూర్ కేంద్రానికి చుట్టుపక్కల దాదాపుగా 30 గ్రామాల నుండి మరియు మారుమూల తండాల నుండి విద్యార్థులు ముల్కనూర్ లో విద్యను అభ్యసిస్తూ ఉంటారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వాలు మారుతున్న ఇప్పటివరకు విద్యార్థులకు ఉపయోగపడే ఒక ఐటిఐ, ఒకేషనల్ మరియు డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయలేకపోతున్నాయి. విద్యార్థులు టెక్నికల్ కోర్సులు, మరియు డిగ్రీ చదవడానికి దూరప్రాంతాలకు, బస్సుల ద్వారా గంటల కొలది ప్రయాణం చేసి ఇబ్బందులు పడుతూ వెళ్లి వస్తున్నారు. ముఖ్యంగా మహిళ విద్యార్థులు దూర ప్రయాణం చేసి చదువుకోవడానికి పడే ఇబ్బందులు భరించలేక మధ్యలోనే చదువు మానేస్తున్నారు. ఈ సమస్యను అర్థం చేసుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ముల్కనూరులో ఐటిఐ మరియు డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి మండల కన్వీనర్ మంద రాజు మరియు శ్రీకాంత్, బొంకూరి రాజులు పాల్గొన్నారు.

# బండ్లను కాంగ్రెస్‌లో చేర్చుకోవద్దంటూ నిరసనలు

జోగులాంబగద్వాల,జూలై4 : గద్వాల ఎమ్మెల్యే బీఆర్ఎస్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్తున్నారనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో నియోజకవర్గంలో జడ్పీ చైర్‌పర్సన్ సరిత అభిమానులు ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఎట్టి పరిస్థితుల్లో ఎమ్మెల్యేను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవద్దంటూ ఆందోళన చేపట్టారు. సరితా తిరుపతయ్యకు ఆ పార్టీ నాయకులు వినతిపత్రాలు అందజేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని నల్లగుంట ప్రాంతంలో సరితా తిరుపతయ్య అభిమాని ప్రసాద్ (25) ఏకంగా సెల్ టవర్ ఎక్కి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశాడు. ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డిని కాంగ్రెస్‌లో చేర్చుకుంటే టవర్ పైనుంచి దూకేస్తానంటూ బెదిరింపులకు దిగాడు. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రసాద్‌కు నచ్చజెప్పి కిందకు దింపే ప్రయత్నం చేస్తున్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273

# విభజన సమస్యలపై చర్చించుకోవడం మంచిదే

### - సిఎం రేవంత్ ఢిల్లీ యాత్రలతోనే కాలం గడుపుతున్నారు

### -బిజెపి మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్

హైదరాబాద్,జూలై4 తెలంగాణ ముచ్చట్లు : విభజన సమస్యలపై చర్చించేందుకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ముఖ్యమంత్రులు సమావేశం కానుండటం మంచిదేనని భాజపా సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. గతం పదేళ్లలో కెసిఆర్ ఈ విషయంలో ఎక్కడా చొరవ చూపలేదని అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇరు రాష్ట్రాల సీఎంల సమావేశంలో పరిష్కారం కాని ఉమ్మడి సమస్యలు చర్చకు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై ఆరు నెలలు దాటినా.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దిల్లీ యాత్రలు చేయడంతోనే సరిపోతోందని విమర్శించారు. పాలనాపరమైన అంశాలపై ఆయన పట్టు సాధించలేదన్నారు. మంత్రివర్గ విస్తరణ విషయంలో దిల్లీ పెద్దలను ప్రసన్నం చేసుకోవడానికి రేవంత్‌రెడ్డి ప్రయత్నాలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలో ఇది పాత సంప్రదాయమే. ఆ పార్టీ అధినాయకత్వం ముందరి కాళ్లకు బంధం వేస్తుంది. రాష్ట్ర అవతరణ వేడుకలకు సోనియా గాంధీ వస్తారని ప్రకటించి ఆ తర్వాత మాట మార్చారు. నలుగురు నాయకుల మధ్య హస్తం పార్టీ ఇరుక్కుంది. హత్యలు, అత్యాచారాలు, అరాచకత్వం పెరిగింది. పాలన పడకేసింది.. ఖజానా ఖాళీ అయింది‘ అని ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ విమర్శించారు.

# ఇరు రాష్ట్రాల సిఎంల భేటీతో సమస్యలకు పరిష్కారం

### టీటీడీపీ అధికార ప్రతినిధి దుర్గాప్రసాద్

హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు : తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు నాయుడు , రేవంత్ రెడ్డి భేటీతో ఇరు రాష్ట్రాల సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్ముతున్నామని, సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబు చొరవ చూపటం శుభపరిణామమని టీటీడీపీ అధికార ప్రతినిధి దుర్గాప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆయన ఎన్టీఆర్ భవన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టీడీపీ వైపు చూస్తున్నారని, పాత టీడీపీ నేతలు సొంత గూటికి రావాల్సిందిగా ఆహ్వానం పలుకుతున్నామని అన్నారు. తెలంగాణలో బడుగు బలహీనవర్గాలకు తెలుగుదేశం అవసరం ఉందని, త్వరలో టీటీడీపీకి నూతన అధ్యక్షుడిని చంద్రబాబు నియమిస్తారని దుర్గాప్రసాద్ అన్నారు. స్వార్ధ ప్రయోజనాల కోసం కేసీఆర్ రాజకీయాలు చేశారని, పదేళ్ళు అధికారంలో ఉన్నప్పుడు బీఆర్ఎస్‌కు ఏడు మండలాలు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. ఆదివారం చంద్రబాబు ఎన్టీఆర్ భవన్‌లో టీటీడీపీ నేతలు, కార్యకర్తలను కలుస్తారన్నారు. తెలంగాణలో టీడీపీ బలోపేతానికి కార్యాచరణ మెదలు పెడతామని చెప్పారు. శవాల మీద పేలాలు ఏరుకునేలా బీఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారన్నారు. ఇరు రాష్ట్రాల సమస్యలు పరిష్కారం అవ్వకూడదని బీఆర్ఎస్ భావిస్తోందని, కేసీఆర్, జగన్ రాజకీయ బలహీనత వలనే తెలుగు రాష్ట్రాలు నష్టపోయాయని, ఒక్క ఎమ్మెల్యే కూడా బీఆర్ఎస్ పార్టీకి మిగలరని దుర్గాప్రసాద్ వ్యాఖ్యానించారు.

# ఘనంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు



కందుకూరు, తెలంగాణ ముచ్చట్లు : శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు గారి పుట్టినరోజు వేడుకను గురువారం యర్రారెడ్డిపాలెం పార్టీ నాయకులు రాజారపు మాలకొండయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. లింగసముద్రం పంచాయతీలోని జంపాలవారిపాలెం వద్ద ఉన్న కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో చదువుకుంటున్న 215 మంది విద్యార్థులకు పుట్టినరోజు సందర్భంగా భోజనాలను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామ టిడిపి అధ్యక్షులు ఉట్లపల్లి పెద్ద మాధవ, టిడిపి నాయకులు పాఠశాలకు వెళ్లి భోజనాలను అందజేశారు.

# మంత్రివర్గ విస్తరణ, పీసీసీ నియామకం

### - అధిష్టానందే తుది నిర్ణయమన్న సిఎం రేవంత్ రెడ్డి
### - టార్చిలైట్ వేసి వెతికినా బిఆర్ఎస్ కనిపించదు
### - కెసిఆర్ వ్యాఖ్యలపై రేవంత్ ఎద్దేవా

న్యూఢిల్లీ,జూలై4తెలంగాణ ముచ్చట్లు : మంత్రివర్గ విస్తరణ, పీసీసీ నియామకంపై అధిష్టానందే తుది నిర్ణయమని సిఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మరోసారికి ఢిల్లీకి వెళ్లిన సీఎం రేవంత్ రెడ్డి.. అధిష్టానం ఇంకా ఏమీ ఖరారు చేయలేదు. మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ అవుతుందనే దానికి మళ్లీ బ్రేక్ పడింది. కాంగ్రెస్ పెద్దలతో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి ఈ విషయాలపై చర్చించారు. అయినప్పటికీ ఈ అంశం ఇంకా సస్పెన్స్ గానే ఉంది. ఈ క్రమంలో.. సీఎం రేవంత్ రెడ్డిమాట్లాడుతూ.. మంత్రివర్గ విస్తరణ, పీసీసీ నియామకం పై ఏఐసీసీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు. బాల్ ఏఐసీసీ కోర్టులో ఉంది.. ఎందుకు ఆలస్యం అవుతుందనేది ఏఐసీసీ అధిష్టానం చెప్పాలన్నారు. కేబినెట్ విస్తరణ, నూతన పీసీసీ నియామకం జరగాలని ఏఐసీసీ అధ్యక్షున్ని కోరాం.. ఏఐసీసీ హైకమాండ్ పరిశీలనలో ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ఇదిలా ఉంటే.. అమిత్ షాకు ఇద్దరు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల సమావేశం పై చర్చించుకుంటున్నామని చెప్పాం.. కేంద్రం సహకరించాలని చెప్పామన్నారు. రాముడి గుడితో పాటూ.. దేవుడి మాన్యాలు.. ఇలా ఎన్నో అంశాలు పరిష్కారం కావాల్సి ఉందన్నారు. ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్య పరిష్కారం జరిగేటివి జరుగుతాయి.. లేదంటే కేంద్రం ఎలాగు ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఇరు రాష్ట్రాల సిఎంల మధ్య జరిగే అంవాలపై ప్రతిపాదనలు ఉన్నాయని అన్నారు. కలసి చర్చించుకోవడం వల్ల మంచి జరిగితే మంచిదేనని అన్నారు. మరోవైపు.. బీఆర్ఎస్, బీజేపీపై సీఎం విమర్శలు గుప్పించారు. సింగిల్ సీటు పార్లమెంట్ లో లేదు.. బీఆర్ఎస్ ను టార్చ్ లైట్ వేసుకొని కేసీఆర్ వెతుక్కోవాలని విమర్శించారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాలు ప్రజలు విసుగు చెంది ఇండియా కూటమికి ఎక్కువ సీట్లు కట్టబెట్టారని పేర్కొన్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ లేదని..టిఆర్ఎస్ బిఆర్ఎస్ గా మారిన తర్వాత తెలంగాణలో తెరాస లేదు భారత్ లో బిఆర్ఎస్ అనేది లేదని సీఎం రేవంత్ రెడ్డి సెటైర్ వేశారు. బీఆర్ఎస్ ఎక్కడుందో కేసిఆర్ కూడా టార్చ్ లైట్ వేసుకొని వెతుక్కుంటున్నారని అన్నారు. బిఆర్ఎస్ అనేది ఇప్పుడు గతించిన చరిత్ర అని స్పష్టం చేశారు. టార్చ్ లైట్ వేసుకుని బీఆర్ఎస్ కోసం వెదుక్కుంటూ జనం వస్తారన్న కేసీఆర్ ’ కొద్ది రోజుల్లోనే టార్చ్ లైట్ పట్టుకొని జనం దోలాడుకుంటా బీఆర్ఎస్ పార్టీకోసం వస్తారని ‘ కేసీఆర్ గురువారం పార్టీ నేతలతో జరిగిన సమావేశంలో వ్యాఖ్యానించారు. ఫామ్ హౌస్‌లో కొంత మంది నేతలతో ఈ వ్యాఖ్యలు చేశారు. రెండున్నర దశాబ్దాల బీఆర్ఎస్ ప్రస్థానంలో ప్రతి అడుగులో అద్భుతమైన విజయగాథలే తప్ప అపజయ గాథలు లేవని, తెలంగాణ సాధన కోసం బయలుదేరిన నాటి వ్యతిరేక పరిస్థితులనే తట్టుకుని నిలబడ్డ పార్టీకి నేటి పరిస్థితులు ఒక లెక్కే కాదని, ఎటువంటి ఆటంకాలనైనా అలవోకగా దాటుకుంటూ ప్రజాదరణను మరింతగా పొందుకుంటూ ముందడుగు వేస్తుందని కేసీఆర్ చెప్పుకొచ్చారు. తన చేష్టలతో తానే ప్రజలచేత ఛీ కొట్టించుకోవడమే యాభై ఏండ్ల కాంగ్రెస్ వైఖరి అనీ పాలనపై విరక్తి చెందారనే విషయం క్షేత్రస్థాయిలో కనిపిస్తున్నదని నే టార్చ్ లైట్ పట్టుకొని జనం దోలాడుకుంటా బీఆర్ఎస్ పార్టీకోసం వస్తారని జోస్యం చెప్పారు. ప్రజలే టార్చ్ లైట్ పెట్టుకుని బీఆర్ఎస్ కోసం దేవులాడుకుంటూ వస్తారని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపైనే రేవంత్ స్పందించారు. కేసిఆర్ కూడా టార్చ్ లైట్ వేసుకొని వెతుక్కుంటున్నారని అన్నారు. అసలు బీఆర్ఎస్ లేదన్నారు.ఎన్నికల సమయంలోనే రాజకీయాలు.. ఆ తర్వాత ఫోకసంతా అభివృద్ధిపైనే ఉంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

# జార్ఖండ్ సిఎంగా తిరిగి హేమంత్ సోరెన్

### ప్రమాణం చేయించిన గవర్నర్ రాధాకృష్ణన్





రాంచీ,జూలై4 : జేఎంఎం నేత హేమంత్ సోరెన్ ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా మూడోసారి పగ్గాలు చేపట్టారు. గురువారం సాయంత్రం ఆయన సీఎంగా ప్రమాణ స్వీకారం చేశారు. రాంచీలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ ఆయనతో ప్రమాణం చేయించారు. భూకుంభకోణం కేసులో అరెస్టయి ఇటీవలే బెయిల్‌పై విడుదలైన హేమంత్.. 5 నెలల తర్వాత మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్ఠించారు. భూ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో జనవరి 31న ఈడీ అధికారులు హేమంత్ సోరెన్‌ను అరెస్టు చేశారు. ఈ పరిణామానికి కొద్దిసేపటి ముందే ఆయన సీఎం పదవికి రాజీనామా చేశారు. దీంతో ఫిబ్రవరి 2న చంపయీ సోరెన్ రాష్ట్ర 12వ ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. హేమంత్‌కు హైకోర్టు తాజాగా బెయిల్ మంజూరు చేయడంతో అయిదు నెలల తర్వాత జూన్ 28న బిర్సా ముండా జైలు నుంచి ఆయన విడుదలయ్యారు. ఈ తరుణంలో బుధవారం చంపయీ సోరెన్ తన సీఎం పదవికి రాజీనామా చేశారు. జేఎంఎం సారథ్యంలోని కూటమి ఎమ్మెల్యేలంతా బుధవారం సమావేశమై హేమంత్ సోరెన్‌ను తమ సభాపక్ష నేతగా ఎన్నుకున్నారు. అనంతరం గవర్నర్‌ను కలిసిన హేమంత్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. దీనికి గవర్నర్ అంగీకరించడంతో రాష్ట్ర 13వ ముఖ్యమంత్రిగా గురువారం ఆయన ప్రమాణస్వీకారం చేశారు. కాగా.. కొత్త కేబినెట్‌లో సీఎం సతీమణి కల్పనా సోరెన్‌కు చోటు దక్కే అవకాశాలున్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. జార్ఖండ్ ముఖ్యమంత్రిగా హేమంత్ సోరెన్ ప్రమాణస్వీకారం చేశారు. గురువారం సాయంత్రం 5 గంటలకు రాజ్‌భవన్‌లో ఈ కార్యక్రమం జరిగింది. తొలుత జులై 7వ తేదీన ఆయన సీఎంగా ప్రమాణం చేయొచ్చని వార్తలు వచ్చాయి కానీ, నాటకీయ పరిణామాల మధ్య ఆయన జులై 4నే సీఎంగా బాధ్యతలు చేపట్టారు. ఈ ప్రమాణస్వీకార కార్యక్రమానికి జార్ఖండ్ ముక్తి మోర్చా పితామహుడైన హేమంతో సోరెన్ తండ్రి, మాజీ సీఎం శిభు సోరెన్ హాజరయ్యారు.

# కాంగ్రెస్ కక్షపూరిత చర్యలు

### - బిఆర్ఎస్ కార్యాలయాల కూల్చివేత దారుణం
### - మండిపడ్డ బిఆర్ఎస్ నేతలు

హనుమకొండ,తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ సర్కార్ విపక్షంపపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ బాస్కర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శించారు. ఈ సందర్భంగా గురువారం ఆయన హనుమకొండలో మీడియాతో మాట్లాడుతూ.. ప్రజా సమస్యలు చెప్పుకునేందుకు బాధితులు బీఆర్ఎస్ కార్యాలయాలకు వస్తున్నారని.. అది చూసి కాంగ్రెస్ ఓర్వలేక... పార్టీ కార్యాలయాలను కూల్చివేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ భూమిని నిబంధనల ప్రకారం మేము పార్టీకి కేటాయించామని చెప్పారు. వరంగల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కూడా పార్క్ స్థలంలోనే కట్టారని, ఇక్కడి ఎమ్మెల్యే తమ కార్యకర్తలపై అక్రమ కేసులు పెడుతున్నారని, తనపై కూడా అక్రమ కేసు పెట్టాలని చూస్తున్నారని దాస్యం వినయ్ బాస్కర్ అన్నారు. పార్టీ కార్యాలయాల జోలికి వస్తే ఖబడ్దార్.. అంటూ హెచ్చరించారు. తమకిచ్చిన నోటీసులకు సమాధానం ఇచ్చానని, హనుమకొండ బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రజలే కాపాడుకుంటారని, న్యాయపోరాటం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హనుమకొండ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఇటుక పెళ్ల కదిలించినా కూడా హైదరాబాద్‌లోని గాంధీభవన్ కూల్చేస్తామని హెచ్చరించారు. గాంధీభవన్ ఒక్కటే కాదని.. జిల్లా కార్యాలయనూ టచ్ చేస్తామన్నారు. బీఆర్ఎస్ కార్యాలయాలను కూల్చివేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందన్నారు. పార్టీ కార్యాలయాలకు భూములు ఇవ్వాలన్న జీవో కేసీఆర్ తెచ్చింది కాదన్నారు. హైదరాబాద్ గాంధీభవన్ కూడా మాలాగా తీసుకున్నదేనని పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. జీవోలను అనుసరించే బీఆర్ఎస్ కార్యాలయాలకు అప్పటి తమ ప్రభుత్వం భూములు కేటాయించిందన్నారు. పార్టీ కార్యాలయాలను తామేమీ కమర్షియల్‌గా వాడుకోవడం లేదని పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు. వరంగల్ కాంగ్రెస్ కార్యాలయంలో కొంతభాగం యూనియన్ బ్యాంక్ కు కిరాయికిచ్చారన్నారు. కరీంనగర్ కాంగ్రెస్ కార్యాలయాన్ని ఏకంగా ఫంక్షన్ హాల్‌గా మార్చేశారని పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.



### అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్బంగా ఘన నివాళిలర్పించిన... కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీ లో

# ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం ఎంపీలు..

భీమవరం, తెలంగాణ ముచ్చట్లు : కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాస్ వర్మ ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీ లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం ఎంపీలు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి సందర్భంగా ఘన నివాళిలర్పించారు. ముందుండి ఈ కార్యక్రమాన్ని నడిపించిన శ్రీనివాస్ వర్మకి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. బ్రిటీష్ పాలకుల గుండెల్లో వణుకు పుట్టించిన స్వరాజ్య సంగ్రామ యోధుడు, తెలుగు జాతి గౌరవాన్ని ఇనుమడింప చేసిన విప్లవకారుడు, మన్యం ప్రజల కోసం తన ప్రాణాలను సైతం తృణప్రాయంగా విడిచిపెట్టిన త్యాగధనుడు శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి న్యూఢిల్లీ లో ఆ మహనీయుని చిత్రపటానికి నివాళులు అర్పించడమైనది. సీతారామరాజు దేశభక్తి, తెగువ, ధైర్యాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షిస్తున్నానన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక



## తెలంగాణ ఫలితాలతో మహా రైతుల బాధ

- రైతురాజ్యం పోయిందని ఆవేదన చెందారు
- మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రాక మానదు
- పలు జిల్లాల నేతలతో బిఆర్ఎస్ అధినే కెసిఆర్

**గజ్వేల్, తెలంగాణ ముచ్చట్లు :** దేశంలో రైతు రాజ్యం తెచ్చుకోవాలని భారాసతో కలిసి అడుగులేస్తూ ముందుకు కదిలిన మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల ప్రజలు మొన్నటి తెలంగాణ ఎన్నికల ఫలితాలతో తీవ్ర ఆవేదన చెందారని ఆ పార్టీ అధినేత కేసీఆర్ అన్నారు. ఖమ్మం, మహబూబాబాద్, వేములవాడ, నర్సాపూర్, ఇబ్రహీంపట్నం తదితర ప్రాంతాల నుంచి తనను కలిసేందుకు వచ్చిన వారినుద్దేశించి ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రం అనతికాలంలోనే ఆదర్శంగా పాలన అందించిందని.. విద్యుత్, సాగు, తాగునీరు, వ్యవసాయం తదితర రంగాల్లో భారాస ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణ దేశ చరిత్రలోనే మునుపెన్నడూ లేని విధంగా కొనసాగిందని పేర్కొన్నారు. తెలంగాణ వ్యవసాయ ప్రగతిని చూసి మహారాష్ట్ర వంటి పక్క రాష్ట్రాల ప్రజలు తమకూ కేసీఆర్ పాలన కావాలని కోరుకున్నారని తెలిపారు. కేసీఆర్ పాలన లేకపోవడం వల్ల తెలంగాణ రైతుల కంటే మహారాష్ట్రతో పాటు దేశ రైతాంగమే తీవ్రంగా నష్టపోయిందని ఇటీవల తనను కలిసిన మహారాష్ట్ర నేతలు అన్నారని భారాస అధినేత వివరించారు. భారాస ఓటమితో రైతురాజ్యాన్ని అందించగల కేసీఆర్ దార్శనిక నాయకత్వాన్ని దేశం కోల్పోయిందని వారు బాధపడ్డారని తెలిపారు. ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటైన తెలంగాణ అనతికాలంలోనే దేశానికి ఆదర్శంగా పాలనను అందించిందని అన్నారు. విద్యుత్, సాగునీరు, వ్యవసాయ తదితర రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణ దేశ చరిత్రలోనే ముందెన్నడూ లేని విధంగా కొనసాగిందని పేర్కొన్నారు. అన్నివర్గాలను కడుపులోపెట్టుకొని తెలంగాణను సకలం బాగుచేస్తున్న కేసీఆర్ పాలన పోతదనుకోలేదని, జరిగిన పొరపాటుకు తెలంగాణ సమాజం బాధపడుతున్నదని కార్యకర్తలు, అభిమానులు పేర్కొన్నారు. తిరిగి కేసీఆర్ ముఖమంత్రి కావాలని, జై సీఎం.. జై కేసీఆర్.. జై తెలంగాణ నినాదాలతో తమ మద్దతు ప్రకటించారు. కేసీఆర్ పాలన లేకపోవడంతో తెలంగాణ రైతుల కంటే మహారాష్ట్రతోపాటు దేశ రైతాంగమే తీవ్రంగా నష్టపోయిందని ఇటీవల తనను కలిసిన మహారాష్ట్ర నేతలు అన్నారని చెప్పారు. తాము నమ్ముకున్న వ్యవసాయ రంగాన్ని ఆగం చేయాలని చూసిన గత బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీ వీధుల్లో దేశ రైతాంగం శాంతియుత పోరాటం చేసిన సంగతిని కేసీఆర్ గుర్తుచేశారు.

## పేదల అభ్యున్నతే లక్ష్యంగా పని చేస్తున్నాం

**- ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం**
**- శ్రీలంక జర్నలిస్టులతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



**హైదరాబాద్, తెలంగాణ ముచ్చట్లు :** పేద ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడు నెలలవుతుందని ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూ.చ తప్పకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. జర్నలిస్టుల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. శ్రీలంక దేశానికి చెందిన మీడియా నిపుణులతో కూడిన ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం గురువారం సచివాలయంలో రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. డాక్టర్ ఎంసీఆర్‌హెచ్ఆర్డీ ఇన్‌స్టిట్యూట్ నిర్వహిస్తున్న మీడియా మేనేజ్‌మెంట్‌పై రెండు వారాల శిక్షణా కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రతినిధి బృందం తెలంగాణలో ఉంది. ప్రతినిధి బృందం పర్యటనను భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ స్పాన్సర్ చేసింది. బృందానికి స్వాగతం పలికిన మంత్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణకు ఘనమైన సాంస్కృతిక చరిత్ర, సహజ వనరులు ఉన్నాయని అన్నారు. ఎమర్జింగ్ టెక్నాలజీల రంగంలోనూ రాష్ట్రం ముందంజలో ఉందిని అన్నారు. రాష్ట్రంలోని జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పలు కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రం లో తమ ప్రభుత్వం పేదలు, రైతుల సంక్షేమానికి అంత్యంత ప్రాధాన్యతను ఇస్తుందని అన్నారు. రైతులకు ఏక కాలంలో రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేస్తున్నామని, పేదలకు ఉచితంగా ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని, రెండు వందల యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకే సిలిండర్ అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తీసుకున్న నిర్ణయాలను మంత్రి గారు వారికి వివరించారు. జర్నలిస్టులతో మాట్లాడిన ఆయన తెలంగాణలో వారు పర్యటించిన ప్రదేశాలు గురించి అడిగి తెలుసుకున్నారు. విదేశాల నుంచి జర్నలిస్టులకు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్న సంస్థను ఆయన అభినందించారు. డైరెక్టర్ జనరల్ ఎంసీఆర్‌హెచ్ఆర్డీ శశాంక్ గోయెల్ సంస్థ చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి మీడియాలో సాంకేతిక రంగంలో కొత్త పరిణామాలు, ఈ అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీల వల్ల ఎదురవుతున్న సవాళ్లపై సందర్శకులకు శిక్షణ ఇచ్చామన్నారు. శ్రీలంకకు చెందిన జర్నలిస్టులు తమకు లభించిన సాదర స్వాగతం, ఆతిథ్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేసారు. శిక్షణా కార్యక్రమం ద్వారా తాము ఎంతో ప్రయోజనం పొందామని చెప్పారు. ఇది తమకు గొప్ప అనుభవం అని చెప్పారు. సమాచార పౌరసంబంధాల శాఖ కమిషనర్ హనుమంతరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కెకె సేవలను పార్టీ వినియోగించుకుంటుంది

**- అవసరమైతే కేబినేట్ హోదాలో సలహాదారుగా నియమిస్తాం**
**- కెకెను కలిసిన సిఎం రేవంత్ రెడ్డి**



**న్యూఢిల్లీ,జూలై4తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు కే. కేశవరావుకు తగు విధంగా గౌరవం ఇస్తామని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన కెకె గురువారం రాజ్యసభకు రాజీనామా చేశారు.ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి కేకే ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. తిరిగి సొంతగూటికి చేరిన కేకేతో భేటీ తర్వాత సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కేకే కు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక సలహాదారుగా క్యాబినేట్ రాంక్ ఇస్తామని తెలిపారు. తెలంగాణాలో ఒక పార్టీ అధికారంలోకి వచ్చాక పదేళ్లు పక్కా ఉంటుందని, ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉందని, రెండోసారి కూడా ఖచ్చితంగా అధికారంలోకి వస్తామని అన్నారు. మూసీ అభివృద్ధి పై దృష్టి పెట్టామని.. ఈ ప్రాజెక్టు తన పేరు పై రికార్డుగా ఉంటుందని రేవంత్ రెడ్డి అన్నారు . మూసి అభివృద్ధి, రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. ప్రభుత్వ వ్యవహారంలో తప్పులకు ఆస్కారం ఇవ్వనని.. రూల్స్ ప్రకారమే ముందుకు పోతానని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత కె.కేశవరావు సేవలను పార్టీ వినియోగించుకుంటుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. రాజ్యసభ సభ్యత్వానికి కేకే రాజీనామా చేయడంపై సీఎం స్పందించారు. కాంగ్రెస్ పార్టీకి ఏది మంచిదో అదే నిర్ణయం కేకే తీసుకున్నారన్నారు.

# వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి

**- వరద ముప్పు నుంచి వరంగల్ నగరానికి విముక్తి - యుద్ధ ప్రతిపాదికన అభివృద్ధి పనులు - వీలైనంత త్వరగా 2050 మాస్టర్ ప్లాన్ - కాళోజీ జయంతికి కళాక్షేత్రం సిద్ధం చేయాలి - సూపర్ స్పెషాలిటీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలి - నిర్దేశిరచిన గడువులోగా పనులు చేయాల్సిందే - వరంగల్ అభివృద్ధిపై మంత్రి పొంగులేటి సమీక్ష**

**హైదరాబాద్,జూలై4 :**చారిత్రాత్మక వరంగల్ నగర అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ, వరంగల్ జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు వరంగల్ జిల్లా పర్యటనలో అక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అనేక హామీలు ఇచ్చారని, ఈ నేపథ్యంలో ప్రభుత్వ ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని వరంగల్ నగర అభివృద్ధి పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ నగర అభివృద్ధిపై గురువారం సచివాలయంలోని తన కార్యాలయంలో జిల్లా మంత్రులు శ్రీమతి కొండా సురేఖ, శ్రీమతి దనసరి అనసూయ సీతక్క, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డిలతో కలిసి సుధీర్ఘంగా ఆరు గంటలపాటు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధి, ఐఆర్ఆర్ భూసేకరణ, ఓఆర్ఆర్ అలైన్ మెంట్, వరంగల్ మాస్టర్ ఎ÷-లాన్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, కుడా మాస్టర్ ప్లాన్, కాళోజీ కళాక్షేత్రం, జిడబ్ల్యుఎంసి పరిధిలో రిటైనింగ్ వాల్ ల నిర్మాణం, వరద నివారణ చర్యలు, ఇంకుడు గుంతల నిర్మాణం, కాళోజి కళాక్షేత్రం నిర్మాణ పనులు, నర్సంపేట్ మెడికల్ కాలేజీ తదితర అంశాలపై చర్చించారు.ఈ సమావేశంలో మంత్రి శ్రీనివాస్ రెడ్డి గారు మాట్లాడుతూ తెలంగాణలో హైదరాబాద్ తర్వాత వరంగల్ అతి పెద్ద నగరమని ఈ నగరాన్ని, హైదరాబాద్ కు దీటుగా అభివృద్ధి పరిచేలా ప్రభుత్వం అడుగులు వేస్తోందని అన్నారు. 2050 వరకు జనాభా పెరుగుదలకు అనుగుణంగా వరంగల్ నగర అవసరాలకు సరిపోయేలా మాస్టర్ ఎ÷-లాన్ ను తయారు చేయాలని మంత్రి గారు అధికారులను ఆదేశించారు. ఈ మాస్టర్ ఎ÷-లాన్ లో ఫార్మా సిటి, ఐటిధ సర్వీసెస్, మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, ఎకొ టూరిజం, ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్, స్టేడియం, ఎయిర్ పోర్టు, లాజిస్టిక్స్ పార్కు, టూరిజం, ఖమ్మం-వరంగల్ రహదారిలో, కరీంనగర్-వరంగల్ రహదారిలో డంపింగ్ యార్డుల ఏర్పాటు వంటి అంశాలు ప్రధానంగా ఉండేలా మాస్టర్ ఎ÷-లాన్ ను వీలైనంత త్వరగా తయారుచేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిపాదించిన ప్రతి ప్రాజెక్టు కు సంబంధించిన డీపీఆర్ లను త్వరితగతిన తయారు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వం నిర్దేశిరచిన గడువులోగా పనులు పూర్తి చేయకపోతే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడానికి ఏ మాత్రం వెనకాడబోమని హెచ్చరించారు. వరంగల్ నగరంలో నిర్మించే రింగ్ రోడ్డు జాతీయ రహదారులకు కనెక్టివిటీ ఉండేలా చూడాలని, అలాగే ఈ ప్రాజెక్టుకు భూసేకరణను యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. సెప్టెంబర్ తొమ్మిదవ తేదీన కాళోజీ జన్మదిన సందర్భంగా కాళోజీ కళాక్షేత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభిస్తారని అప్పటివరకు పెండింగ్ పనులను పూర్తి చేయాలన్నారు. నర్సంపేటలోని మెడికల్ కాలేజీ కార్యకలాపాలు ఈ ఏడాది నుంచి ప్రారంభించడానికి ఉన్న సాధ్యసాధ్యాలను పరిశీలించాలని ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా చొంగ్తు ని ఆదేశించారు.వరంగల్ సూపర్ స్పెషాలిటీ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. కాజీపేట్ అయోధ్యాపురం ఆర్ఓబీ నిర్మాణ పనుల ఆలస్యంపై మంత్రి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏండ్లు గడిచినా ఇంకా డ్రాయింగ్ ల దగ్గరే ఉండడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. వరంగల్ నగరం వరద ముప్పుకి గురి కాకుండా, వరద నీరు సాఫీగా వెళ్లడానికి నాలాలను విస్తరించాలని ఇందుకోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలన్నారు. డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (డీఆర్ఎఫ్) బలోపేతం చేయాలని ఇందుకు అవసరమైన సిబ్బందిని రెవెన్యూ శాఖ నుండి సమకూరుస్తామని తెలిపారు. నాలాలు, చెరువులు ఆక్రమణకు గురి కావడం వల్లే తరచూ వరంగల్ నగరం వరద ముప్పుకు గురవుతుందన్నారు. ఈ నాలాలు అక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలని, ఈ నాలాలను ఆక్రమించుకుని అక్కడ నివాసం ఉంటున్న వారిని తక్షణమే మరో ప్రాంతానికి తరలించాలని ఈ సమయంలో మానవతా దృక్పథంతో వ్యవహరించి పేదప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా వారికి ఇండ్లు, ఇండ్ల స్థలాలను ఇవ్వాలని అన్నారు. కొత్తగా నాలాలు అక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు వైద్య సేవలు అందేలా డాక్టర్లను అందుబాటులో ఉంచాలన్నారు. వరంగల్ ఎంజిఎం హాస్పిటల్ లో గతంలో కంటే వసతులను మెరుగుపరచాలను వైద్య అధికారులను సూచించారు.

ఈ సమావేశంలో వరంగల్ జిల్లా ప్రజా ప్రతినిధులు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, శాసన సభ్యులు కడియం శ్రీహరి, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవ రెడ్డి, కె.నాగరాజు, శాసనమండలి సభ్యులు బండ ప్రకాష్, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, బస్వరాజు సారయ్య, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి దాన కిశోర్, ఆరోగ్య శాఖ కార్యదర్శి డా. క్రిస్టినా చొంగ్తు, రోడ్లు ,భవనాల శాఖ కార్యదర్శి హరిచందన , సీడీఎంఏ విపి గౌతమ్ తదితరులు పాల్గొన్నారు. వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్ లు డాక్టర్ సత్య శారదా, పి. ప్రావీణ్య, వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, సంబంధిత శాఖల ఉన్నత అధికారులు అధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
TELTEL12273
ముచ్చట్లు

# బొగ్గు బ్లాకులు సింగరేణికే కేటాయించాలి

## - హైదరాబాద్‌కు ఐటీఐఆర్‌ను పునరుద్ధరించాలి.. - తెలంగాణకు 25 లక్షల ఇళ్లు మంజూరు చేయండి..- రక్షణ శాఖ భూముల 2,450 ఎకరాలు కేటాయించండి. - విభజన చట్టంలో పేర్కొన్న అంశాలను నెరవేర్చాలి.. బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేయండి - ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి

న్యూఢిల్లీ,జూలై4 **తెలంగాణ ముచ్చట్లు :** సింగరేణి పరిధిలోని బొగ్గు గనులను సింగరేణికే కేటాయించాలని, ప్రస్తుతం వేలంలో పెట్టిన శ్రావణపల్లి బొగ్గు బ్లాక్‌ను వేలం జాబితా నుంచి తొలగించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ రంగంలో ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీలో తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం, కేంద్ర ప్రభుత్వానికి 41 శాతం వాటాలున్నట్లు ప్రధానమంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. గనులు, ఖనిజాభివృద్ధి నియంత్రణ చట్టంలోని (ఎంఎండీఆర్) సెక్షన్ 11ఏ/17 (ఏ) (2) ప్రకారం వేలం జాబితా నుంచి శ్రావణపల్లి గనిని తొలగించాలని, అదే సెక్షన్ ప్రకారం గోదావరి లోయ బొగ్గు నిల్వల క్షేత్రం పరిధిలోని కోయగూడెం, సత్తుపల్లి బ్లాక్ 3 గనులనూ సింగరేణికే కేటాయించాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. రాష్ట్రంలోని విద్యుదుత్పత్తి కేంద్రాల అవసరాలు తీర్చేందుకు ఈ గనుల కేటాయింపు కీలకమైనందున, సింగరేణికే వాటిని కేటాయించాలని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఆయన నివాసంలో గురువారం మధ్యాహ్నం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కలిశారు. బొగ్గు గనుల కేటాయింపు, ఐటీఐఆర్ పునరుద్ధరణ, రక్షణ భూముల కేటాయింపు, రాష్ట్ర పునర్విభజన చట్టంలోని అంశాలపై ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. ప్రధానమంత్రి నివాసానికి మధ్యాహ్నం 12.30 గంటలకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుమారు గంటసేపు రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై ప్రధానమంత్రితో చర్చించారు. ప్రధానమంత్రితో ముఖ్యమంత్రి భేటీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పాల్గొన్నారు. 2010 సంవత్సరంలో నాటి యూపీఏ ప్రభుత్వం హైదరాబాద్, బెంగళూరు నగరాలకు సమాచార సాంకేతిక పెట్టుబడుల ప్రాంతం (ఐటీఐఆర్) మంజూరు చేసిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఐటీ రంగంలో నూతన కంపెనీలు, డెవలపర్లను ప్రోత్సహించేందుకు వీలుగా తెలంగాణ ప్రభుత్వం 3 క్లస్టర్లలో అందుకు అవసరమైన భూమిని గుర్తించిందన్నారు. 2014 తర్వాత ఐటీఐఆర్ ముందుకు సాగలేదని, హైదరాబాద్‌కు ఐటీఐఆర్ పునరుద్ధరించాలని పీఎంను సీఎం కోరారు. ప్రతి రాష్ట్రంలో ఒక ఐఐఎం స్థాపించాలని కేంద్ర ప్రభుత్వం విధాన నిర్ణయంగా తీసుకున్నా ఇప్పటివరకు తెలంగాణకు ఐఐఎం మంజూరు కాలేదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. వెంటనే హైదరాబాద్‌లో ఐఐఎం మంజూరు చేయాలని, ఇందుకోసం హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్‌లో సరిపడా భూమి అందుబాటులో ఉందని తెలిపారు. సెంట్రల్ యూనివర్సిటీలో కాకుండా మరెక్కడైనా ఐఐఎం ఏర్పాటు చేస్తామన్నా ప్రత్యామ్నాయంగా భూ కేటాయింపునకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి వివరించారు. రాష్ట్ర పునర్విభజన సమయంలో కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన విషయాన్ని ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి గుర్తు చేశారు. కోచ్ తయారీ కేంద్రానికి బదులు కాజీపేటలో పీరియాడికల్ ఓవరోలింగ్ వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తున్నట్లు 2023 జులైలో రైల్వే మంత్రిత్వ శాఖ ప్రకటించిందని తెలిపారు. దేశంలోని ఇతర ప్రాంతాలకు కోచ్ ఫ్యాక్టరీలు మంజూరు చేసిన రైల్వే శాఖ కాజీపేటలో మాత్రం రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం సాధ్యం కాదని ప్రకటించడం సరికాదన్నారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ మంజూరు చేయాలని ప్రధానమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఇండియా సెమీకండక్టర్ మిషన్ లో తెలంగాణను చేర్చాలని ప్రధానమంత్రి మోదీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్‌లో సెమీకండక్టర్ ఫ్యాబ్స్ ను నెలకొల్పేందుకు పలు కంపెనీలు ఆసక్తి కనపర్చుతున్నట్లు మోదీకి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఆయా కంపెనీల ప్రతిపాదనలు ప్రస్తుతం ఇండియా సెమీకండక్టర్ మిషన్ సమీక్షలో ఉన్నందున, ఇండియా సెమీకండక్టర్ మిషన్ లో తెలంగాణ రాష్ట్రానికి చోటు కల్పించాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన్ తొలి దశలో తెలంగాణ రాష్ట్రానికి తక్కువ ఇళ్లు మంజూరయ్యాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. నాడు రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు పీఎంఏవై మార్గదర్శకాలకు అనుగుణంగా లేకపోవడంతో తక్కువ ఇళ్లు మంజూరయ్యాయని వివరించారు. 2024-25 నుంచి ప్రారంభమవుతున్న పీఎంఏవై పథకంలో 3 కోట్ల గృహాలను లక్ష్యంగా ఎంచుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, అందులో తెలంగాణకు 25 లక్షల ఇళ్లు మంజూరు చేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. పీఎంఏవై మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాల విధివిధానాలను రూపొందించేందుకు సిద్దంగా ఉందని ముఖ్యమంత్రి వెల్లడించారు. సంసిద్ధంగా ఉంది. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి నిధి కింద కేంద్ర ప్రభుత్వం 2015 నుంచి 2019 వరకు అయిదేళ్లలో తెలంగాణకు రూ.2,250 కోట్లు కేటాయించిందని ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఒక్కో ఏడాదికి రూ.450 కోట్ల చొప్పున ఈ గ్రాంట్ మంజూరు చేశారని, 2019-20, 2021-22, 2022-23, 2023-24 సంవత్సరాలకు సంబంధించి బీఆర్‌జీఎఫ్ కింద తెలంగాణకు రావల్సిన రూ.1,800 కోట్లు విడుదల చేయాలని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. రాజధాని హైదరాబాద్‌లో పెరిగిన ట్రాఫిక్ అవసరాల దృష్ట్యా హైదరాబాద్-కరీంనగర్ రహదారి, హైదరాబాద్- నాగ్‌పూర్ రహదారి (ఎన్‌హెచ్-44)పై ఎలివేటెడ్ కారిడార్ల నిర్మించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి ప్రధానమంత్రికి తెలియజేశారు. ఆ రెండు కారిడార్ల నిర్మాణానికి అడ్డంకి లేకుండా మార్గమధ్యంలో రక్షణశాఖ పరిధిలో ఉన్న భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కోరారు. ఆ కారిడార్లతో పాటు హైదరాబాద్ నగరంలో రహదారుల విస్తరణ, రవాణా, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర రక్షణ శాఖ పరిధిలో 2450 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆ భూములకు ప్రత్యామ్నాయంగా రావిరాల ప్రాంతంలో రీసెర్చ్ సెంటర్ ఇమరాత్‌కి లీజుకు ఇచ్చిన 2,462 ఎకరాల భూములను పూర్తిగా కేంద్రానికి అప్పగించేందుకు తమ ప్రభుత్వం సంసిద్ధంగా ఉందని తెలిపారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం తెలంగాణలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి బయ్యారంలో స్టీల్ ఎ÷-లాంట్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని ప్రధానమంత్రి మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ సంస్థలు ఇప్పటికే సాధ్యాసాధ్యాల నివేదికలు సమర్పించాయని, వెంటనే ఉక్కు కర్మాగారాన్ని నెలకొల్పి పక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి కోరారు. భారత్‌మాల పరియోజన మొదటి దశలో కేంద్ర ప్రభుత్వం హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగం (సంగారెడ్డి నుంచి చౌటుప్పల్ వరకు) జాతీయ రహదారి నిర్మాణానికి ఆమోదం తెలిపిందని ప్రధానమంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. ఆ రహదారి నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ వ్యయంలో 50 శాతం ఖర్చును ఇవ్వడంతో పాటు రహదారి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసేందుకు ÷ూష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని ప్రధానమంత్రికి ముఖ్యమంత్రి తెలియజేశారు. ఈ రహదారులకు సంబంధించిన టెండర్ల పక్రియను వీలైనంత తొందరగా చేపట్టాలని కోరారు. హైదరాబాద్ చుట్టూ జాతీయ రహదారుల అభివృద్ధికి అత్యంత ఉపయోగంగా ఉండే ఆర్‌ఆర్‌ఆర్ దక్షిణ భాగాన్ని (చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు) వెంటనే జాతీయ రహదారిగా గుర్తించి, వెంటనే భారత్ మాల పరియోజనలో దాని నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలోని ప్రధాన పట్టణాలు, పుణ్య క్షేత్రాలకు పెరిగిన రవాణా అవసరాల దృష్ట్యా 13 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. జగిత్యాల-పెద్దపల్లి-కాటారం, దిండి-దేవరకొండ-మ్లలెపల్లి-నల్గొండ, భువనగిరి- చిట్యాల, చౌటుప్పల్ అమన్‌గల్-షాద్ నగర్-సంగారెడ్డి, మరికల్-నారాయణపేట రామసముద్ర, వనపర్తి-కొత్తకోట-గద్వాల మంత్రాలయం, మన్నెగూడ-వికారాబాద్-తాండూరు-జహీరాబాద్-బీదర్, కరీంనగర్-సిరిసిల్ల- కామారెడ్డి-ఎల్లారెడ్డి-పిట్లం, ఎర్రవల్లి ఎక్స్ రోడ్డు-గద్వాల-రాయచూరు, కొత్తపల్లి- హుస్నాబాద్- జనగాం-హైదరాబాద్, సారపాక- ఏటూరునాగారం, దు÷-దదెడ-కొమురవెల్లి-యాదగిరిగుట్ట రాయగిరి క్రాస్ రోడ్డు, జగ్గయ్యపేట-వైరా-కొత్తగూడెం రహదారులను జాతీయ రహదారులుగా అప్‌గ్రేడ్ చేయాలని ప్రధానమంత్రిని ముఖ్యమంత్రి కోరారు.

# నిఘా విభాగాలకు నిధులు కేటాయించండి

## - అదనపు ఐపీఎస్ పోస్టుల మంజూరు చేయండి.. - సీఆర్పీఎఫ్, జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటుచేయాలి - కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు సిఎం రేవంత్ రెడ్డి వినతి



న్యూఢిల్లీ,జూలై4 **తెలంగాణ ముచ్చట్లు :** రాష్ట్ర స్థాయి అత్యున్నత నిఘా విభాగాలైన తెలంగాణ యాంటీ నార్కొటిక్స్ బ్యూరో (టీజీ న్యాబ్), తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీ సీఎస్‌బీ) ఆధునీకరణకు అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీలో కేంద్ర హోంశాఖ మంత్రిని ఆయన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం కలిశారు. సుమారు గంటపాటు కొనసాగిన భేటీలో వివిధ అంశాలను కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. భేటీలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణతో పాటు అరికట్టడానికి కావల్సిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరికరాల కొనుగోలు కోసం టీజీ న్యాబ్‌కు రూ.88 కోట్లు, టీజీ సీఎస్‌బీకి రూ.90 కోట్లు కేటాయించాలని కేంద్ర మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి కోరారు. ప్రతి ఐదేళ్లకు ఒకసారి ఐపీఎస్ క్యాడర్ సమీక్ష చేయడం తప్పనిసరని, తెలంగాణకు సంబంధించి 2016లో మొదటి సారి సమీక్ష నిర్వహించారని, నాటి నుంచి సమీక్ష చేయనుందున వెంటనే సమీక్ష చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు 61 ఐపీఎస్ పోస్టులు కేటాయించారని, కొత్త రాష్ట్ర అవసరాలకు ఐపీఎస్‌లు సరిపోనందున, తెలంగాణకు అదనంగా మరో 29 ఐపీఎస్ పోస్టులు కేటాయించాలని విజఙప్తి చేశారు. తెలంగాణ సరిహద్దు రాష్ట్రాలైన ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రల్లో వామపక్ష తీవ్రవాదానికి వ్యతిరేకంగా పెద్ద సంఖ్యలో సెక్యూరిటీ ఫోర్స్ క్యాంపులు ఏర్పాటు చేసిన విషయాన్ని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఆదిలాబాద్, మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కూడా ఇదే విధమైన క్యాంపులను ఏర్పాటు చేయడానికి అవకాశం ఉందన్నారు. వామపక్ష తీవ్రవాద ప్రభావిత జిల్లాలుగా గతంలో ఉండి తొలగించిన మూడు జిల్లాలను ఎస్‌ఆర్‌ఈ కింద (భద్రతాపరమైన వ్యయం, చెల్లింపులు) తిరిగి కొనసాగించాలని కోరారు. సరిహద్దు రాష్ట్రాలతో విశాలమైన సరిహద్దు ఉండటంతో తెలంగాణ భద్రతపైన మరింత దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కేంద్ర హోం శాఖ మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాదాన్ని అణిచి వేసేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం కొండవాయి గ్రామం, ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామ పరిధిలో సీఆర్పీఎఫ్ జేటీఎఫ్ క్యాంపులు ఏర్పాటు చేయాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లోని కర్రె గుట్టల కొండల్లో ఉన్న అనుకూలతను ఆసరాగా చేసుకొని సీపీఐ మావోయిస్టు కమిటీ ఒక ప్రత్యేక దళాన్ని ఏర్పాటు చేసి తమ ప్రాబ్యల విస్తరణకు ప్రయత్నిస్తోందని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. మావోయిస్టు ప్రత్యేక దళం కదలికల నియంత్రణతో పాటు నిర్మూలనకు జేటీఎఫ్ క్యాంపులు ఉపయోగపడతాయని తెలిపారు. ఎస్పీవోలకు చెల్లించాల్సిన నిధుల్లో కేంద్రం వాటా 60 శాతం నాలుగేళ్ల నుంచి పెండింగ్ లో ఉందని, ఆ మొత్తం రూ.18.31 కోట్లు విడుదల చేయాలని కోరారు. మావోయిస్టుల నియంత్రణ కోసం ఏర్పాటు చేసిన ఎస్పీవోల్లో మాజీ సైనికులు, మాజీ పోలీసులను మాత్రమే చేర్చుకోవాలనే నిబంధన సమాచారం చేరవేతకు ఇబ్బందిగా ఉందన్నారు. 1065 మందిని ఎస్పీవోల్లో చేర్చుకోవడానికి నిబంధనలు సడలించాలని కోరారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో మాజీ సైనికులు, మాజీ పోలీసులు అందుబాటులో లేరని కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ పునర్విభజన సమస్యల పరిష్కారానికి సహకరించాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. షెడ్యూల్ 9లోని (చట్టంలోని 53, 68, 71 సెక్షన్ల ప్రకారం) ప్రభుత్వ భవనాలు, కార్పొరేషన్ల పంపిణీ, షెడ్యూల్ పదిలోని సంస్థల వివాదం (చట్టంలోని 75 సెక్షన్ ప్రకారం) సామరస్యపూర్వకంగా పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. పునర్విభజన చట్టంలో ఎక్కడా ప్రస్తావించని ఆస్తులు,సంస్థలను ఆంధ్రప్రదేశ్ క్లెయిమ్ చేసుకుంటున్నందున, అందులో తెలంగాణకు న్యాయం జరిగేలా చొరవ చూపాలని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక


# సినిమా న్యూస్



## సన్నని నడుముతో అందాల దివి.. వ్వాటే లుక్



బిగ్ బాస్ బ్యూటీ దివి గ్లామర్ షో గురించి అందరికీ తెలిసిందే. ఆ అందాలను వర్ణించిన తీరు కోసం ఎంత చెప్పినా తక్కువే. మోడల్ గా కెరీర్ స్టార్ట్ చేసిన దివి.. బిగ్ బాస్ తో మంచి ఫాలోయింగ్ సంపాదించుకుంది. తనకంటూ స్పెషల్ ఫ్యాన్ బేస్ క్రియేట్ చేసుకుంది. సూపర్ స్టార్ మహేష్ బాబు మహర్షిలో నటించి ఒక్కసారిగా లైమ్ లైట్ లోకి వచ్చింది. ఆ తర్వాత బిగ్ బాస్ హౌస్ లో అడుగుపెట్టే ఛాన్స్ కొట్టేసింది. ఆ షోతో ఒక్కసారిగా పాపులారిటీ సొంతం చేసుకున్న దివి.. తన అందంతోపాటు ఆటతో ఆకట్టుకుంది. బిగ్ బాస్ టైటిల్ గెలవకపోయినా.. మనసులు గెలుచుకుంది. హౌస్ నుంచి బయటకు వచ్చాక మెగాస్టార్ చిరంజీవి గాడ్ ఫాదర్ మూవీలో నటించే ఛాన్స్ కొట్టేసింది. చిన్న రోల్ లో యాక్ట్ చేసిన దివి.. తన నటనతో మెప్పించింది. చివరగా లంబసింగి సినిమాతో హీరోయిన్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ప్రస్తుతం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ పుష్ప మూవీలో మంచి స్కోప్ ఉన్న పాత్రలో నటిస్తోంది అమ్మడు. బాలయ్య, బాబీ కాంబోలో రానున్న సినిమాలో కూడా యాక్ట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అలా వరుస అవకాశాలు అందుకుంటోంది. అయితే సినిమాల్లో ఎంత బిజీగా ఉన్నా.. సోషల్ మీడియాలో కూడా ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటోంది అమ్మడు. ఎప్పటికప్పుడు కొత్త పిక్స్ ను షేర్ చేస్తూ సందడి చేస్తుంటోంది. జిమ్ వేర్ తోపాటు టైట్ ఫిట్ డ్రెస్సుల్లో ఫోటోలు దిగి సెగలు రేపుతుంటోంది బ్యూటీ. తన ఒంపు సొంపులతో ఆకట్టుకుంటోంది. అదిరిపోయే స్ట్రక్చర్ తో కుర్రాళ్ల దృష్టిని తన వైపుకు తిప్పుకుంటోంది. స్టార్ హీరోయిన్లకు మించి తన అందాలతో ఆరబోస్తుంటోంది. అల్ట్రా స్టైలిష్ లుక్స్ తో ఫిదా చేస్తుంటోంది. తాజాగా బ్లాక్ అండ్ వైట్ కలర్ లంగా వోణీలో తళుక్కుమంది. కళ్లలో చూడు.. కనపడా? అంటూ క్రేజీ క్యాప్షన్ ఇచ్చింది. తన నడుమును వయ్యారంగా చూపిస్తూ క్లీన్ బౌల్డ్ చేస్తోంది దివి. ప్రస్తుతం బ్యూటీ కొత్త పిక్స్ నెట్టింట ఫుల్ వైరల్ గా మారాయి. అమ్మడు లంగా వోణీలో అదిరిపోయిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. నడుము మడత.. కిర్రాక్ అని చెబుతున్నారు. హెయిర్ లీవ్ చేసి ఓర చూపుతో మైండ్ బ్లాక్ చేస్తుందని అంటున్నారు. నెక్ సెట్.. ఆమె అందాన్ని మరింత పెంచిందని చెబుతున్నారు. మరి బ్యూటీ అందాల జాతర మీరు చూశారా?

## పెళ్లి ఎప్పుడు... ఎన్ని సార్లు పెళ్లి చేసుకోవాలి?




టాలీవుడ్ తో పాటు కోలీవుడ్, బాలీవుడ్ లో ఒకానొక సమయంలో వరుస సినిమాలు చేసి స్టార్ హీరోయిన్ గా గుర్తింపు దక్కించుకుంది. మహేష్ బాబు వంటి స్టార్ హీరో సినిమాకే డేట్లు లేవు అంటూ చెప్పేంత బిజీగా గతంలో సినిమాలు చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఇప్పుడు చేతిలో సినిమాలు లేకపోవడంతో దిక్కులు చూస్తూ ఉండి పోవాల్సిన పరిస్థితి. ప్రస్తుతం రకుల్ ప్రీత్ సింగ్ చేతిలో ఉన్న ఒకేఒక్క సినిమా ఇండియన్ 2. యూనివర్శిల్ స్టార్ కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో రూపొందిన ఇండియన్ 2 సినిమా వచ్చే వారంలో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా లో రకుల్ ప్రీత్ సింగ్ కీలకమైన చిన్న పాత్రలో నటించినట్లు చిత్ర యూనిట్ సభ్యుల ద్వారా సమాచారం అందుతోంది. ఇండియన్ 2 సినిమా ప్రమోషన్ లో భాగంగా రకుల్ ప్రీత్ సింగ్ కూడా చిత్ర యూనిట్ సభ్యులతో కలిసి మీడియా ముందుకు వచ్చింది. సోషల్ మీడియా ద్వారా కూడా ఇండియన్ 2 గురించిన విషయాలను పంచుకుంది. తాజాగా సోషల్ మీడియాలో అభిమానులతో చిట్ చాట్ చేసింది. రకుల్ ప్రీత్ సింగ్ సోషల్ మీడియాలో ఫ్యాన్స్ అడిగిన పలు ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చింది. ఆ సమయంలోనే ఒక వ్యక్తి మేడమ్ పెళ్లి ఎప్పుడు ప్లాన్ చేస్తున్నారు అంటూ ప్రశ్నించాడు. ఆ ప్రశ్నకు రకుల్ ఫన్నీగా స్పందిస్తూ.. ఎన్ని సార్లు పెళ్లి చేసుకోవాలి అంటూ ఎదురు ప్రశ్నించింది. జాకీ భగ్నానీ ని రకుల్ ప్రీత్ సింగ్ ఇప్పటికే వివాహం చేసుకుంది. రకుల్ ప్రీత్ సింగ్ వివాహం చాలా వైభవంగా జరిగింది. వారం పది రోజుల పాటు సోషల్ మీడియాలో రకుల్, జాకీ భగ్నానీల పెళ్లి వీడియోలు మరియు ఫోటోలు సందడి చేశాయి. అంతగా హడావుడి చేసినా కూడా ఆ వ్యక్తి రకుల్ ప్రీత్ సింగ్ పెళ్లి జరిగిన విషయం గుర్తించలేదో, మరి మర్చి పోయాడో అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

## టాలీవుడ్ లో రష్యా భామ!



టాలీవుడ్ లో విదేశీ భామలు నటించడం అన్నది చాలా రేర్. రాజమౌళి, సింగీతం శ్రీనివాసరావు లాంటి స్టార్ డైరెక్టర్లు విదేశీ నటుల్ని తీసుకొచ్చి సాహసాలు చేయాలి తప్ప! మిగతా వారెవ్వరూ వాళ్ల జోలికి వెళ్లరు. ఆర్ ఆర్ ఆర్ చిత్రంలో బ్రిటన్ బ్యూటీ ఒలివియో మోరీస్, అలీసన్ డొడ్డి లాంటి వారిని తన కథలో పాత్రలకు అవసరం మేర జక్కన్న తీసుకొచ్చారు. అంతకు ముందు సింగీతం వెల్కమ్ ఒబామా సినిమా లో చైల్డ్ ఆర్టిస్ట్ పాత్ర కోసం రిచెల్ అనే ఓ బాలుడిని తీసుకొచ్చాడు. ఆ బాలుడి చుట్టూనే ఆ కథ ఉండటంతో తప్పలేదు. వీళ్లు గాకీ విదేశీ భామల కేటగిరికి సన్నిలియోన్ లాంటి వాళ్లు వస్తారు. ఇక బ్యాక్ గ్రౌండ్ లో పనిచేసే విదేశీయులున్నా? వాళ్లంతా లెక్కలోకి రానివారే. వీళ్లందరికంటే ముందు తీన్మార్ సినిమాలో రష్యాకి చెందిన అన్నాలెజ్నీవా కూడా నటించారు. అందులో ఆమె పవన్ కళ్యాణ్ కి జోడీగా ఓ పాత్ర చేసారు. ప్రస్తుతం ఆమె పవన్ కళ్యాణ్ భార్య అన్న సంగతి తెలిసిందే. తాజాగా అదే రష్యా నుంచి మరో భామ టాలీవుడ్ కి దిగుమతి అయింది. లియుబా పామ్ అనే అమ్మడు ఎంట్రీ ఇచ్చింది. నిన్ను వదలను అనే హారర్ సినిమాలో నటిస్తుంది. షిరాజ్ మోహదీ దర్శకత్వంలో అశోక్ కుల్లర్ నిర్మిస్తోన్న చిత్రమిది.

## ఇదంతా మీ వల్లే.. అని ఎమోషనల్ అవుతున్న ఊర్వశి!



బాలీవుడ్ నటి ఊర్వశి రౌతేలా గురించి సోషల్ మీడియా ఉపయోగించే వారికి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఎప్పుడు సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉండే ఈ భామ 2024లో ఇన్స్టాగ్రామ్‌లో అత్యధిక ఫాలోవర్లు కలిగిన టాప్ 10 భారతీయులలో ఒకరుగా గుర్తింపు తెచ్చుకుంది. ఈమెకు ఇంస్టాగ్రామ్ లో సుమారు 72.9 మిలియన్ల మంది ఫాలోవర్స్ ఉన్నారు. భారతదేశంలోనే అత్యధికంగా అభిమానులు ఫాలో అవుతున్న నటీమణులలో ఒకరుగా గుర్తింపు తెచ్చుకోవడం తో పాటు ఈ ఘనత సాధించిన అతి తక్కువ వైశం వ్యక్తిగా కూడా ఊర్వశి రౌతేలా ఇప్పుడు బాగా పాపులర్ అయ్యారు. ఊర్వశి రౌతేలా ఫార్చ్ టాప్ 10 లిస్టులో ఎంట్రీ ఇవ్వడం అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది. 2013లో సినీ ఇండస్ట్రీ లోకి అడుగుపెట్టిన ఈ బ్యూటీ నెట్వర్క్ ఇప్పుడు 770 కోట్లు అని అంచనా. అయితే ఇది ఆమెకు వారసత్వంగా వచ్చిన ఆస్తి కాదు.. ఇందులోని ప్రతి రూపాయి ఆమె ఎంతో కష్టపడి సంపాదించింది. ఆమెకు ఇంస్టాగ్రామ్ లో ఉన్న ఫాలోయింగ్ పలువురు టాప్ రేంజ్ బాలీవుడ్ సెలబ్రిటీలను ఎప్పుడో దాటేసింది. ఒకరకంగా చెప్పాలి అంటే కింగ్ కోహ్లీ, మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కంటే కూడా ఈమెకే ఇంస్టాగ్రామ్ లో ఫాలోయింగ్ ఎక్కువ. ఇదంతా ఆమె తన పట్టుదలతో, ఎంతో క్రమశిక్షణతో సాధించిన విజయం. గతంలో ఒకసారి ద యంగెస్ట్ ఇండియన్ అచీవర్ రికార్డ్ ఫోర్బ్స్ టాప్ 10 లిస్టులో ఈమె పేరు నమోదయింది. సంవత్సరాలు గడిచే కొద్దీ ఈ రికార్డులు పెరుగుతున్నాయి తప్ప తగ్గే సూచనలు కనిపించడం లేదు. గత కొద్ది సంవత్సరాలుగా భారత దేశంలోనే కాకుండా ఇంటర్నేషనల్ ప్లాట్ఫామ్స్ లో కూడా ఊర్వశి రౌతేలా బాగా పాపులర్ అయింది. ప్రస్తుతం చేతిలో ఎన్నో ప్రాజెక్ట్లో క్షణం కూడా తీరిక లేకుండా బిజీగా ఉన్న ఊర్వశి రౌతేలా.. తన ఖాతాలో చేరిన మరొక అరుదైన రికార్డు గురించి ఎంతో మెరిసిపోయారు.”

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh. 9493669669**
**TELTEL12273** Website : www.telanganamuchatlu.in “Mail I'd: telanganamuchatlu.in@gmail.com